


జోడు రమేష్ కుమార్
చీఫ్ బ్యూరో
+91 99592 92159



KADILIMCHE VAARTHA Telugu daily

# కదిలించే వార్త
తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 06 సంచిక : 150 పేజీలు : 08, వెల రూ. 5రూ/ శుక్రవారం- 21 - నవంబర్- 2025

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar.


## విశాఖ కార్ల షోరూమ్‌లో అగ్నిప్రమాదం - ఎగసిపడిన మంటలు

మంటల ధాటికి 2 కార్లు దగ్ధం,

పాక్షికంగా దగ్ధమైన 2 కార్లు

నాలుగు ఫైరింజన్లతో మంటలార్పిన అగ్నిమాపక సిబ్బంది



విశాఖ మద్దిలపాలెంలోని ఓ కార్ల షోరూమ్‌లో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. మంటల ధాటికి 2 కార్లు దగ్ధమయ్యాయి, మిగతా..2లో

## బంగాళాఖాతంలో మళ్లీ అల్పపీడనం! - రాబోయే రోజుల్లో మరింత పెరగనున్న చలి

22న ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం

24 నాటికి వాయుగుండంగా మారే ఛాన్స్

కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా రెండు నుండి మూడు డిగ్రీలు తక్కువగా నమోదవుతాయని వెల్లడి



ఉపరితల ఆవర్తనం ప్రభావంతో ఈ నెల 22న ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. తదుపరి 48 గంటల్లో ఈ అల్పపీడనం పశ్చిమ వాయువ్య దిశలో కదులుతూ మరింత బలపడి ఈ నెల 24 నాటికి మిగతా..2లో

## విద్యార్థుల చేతిలోనే భవిష్యత్తు, కష్టపడితేనే విజయం మీ సొంతం



- విజన్‌తో ముందుకెళితే అద్భుతాలు సృష్టించవచ్చన్న నారా భువనేశ్వరి
- 2వ రోజు కుప్పం నియోజకవర్గం పర్యటనలో నారా భువనేశ్వరి
- కస్తూర్బా పాఠశాల విద్యార్థులతో కలిసి భోజనం చేసిన భువనేశ్వరి
- విద్యార్థులతో కలిసి ఆటోలో ప్రయాణం

అమరావతి : క్రమశిక్షణ, పట్టుదల ఉంటే విజయం మన సొంతమవుతుందని ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి అన్నారు. దేశ భవిష్యత్ విద్యార్థుల చేతిలోనే ఉందన్నారు. పిల్లల పెంపకంలో తల్లి పాత్ర కీలకమైందని, చిన్నతనం నుంచే పిల్లలకు విలువలు నేర్పించాలని అన్నారు. మిగతా..2లో

## ఈ నెల 24 నుంచి రైతన్నా, మీకోసం: 10 వేలమందితో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

- వ్యవసాయంలో పంచ సూత్రాలపై ఏడు రోజులపాటు కార్యక్రమాలు
- అగ్రిటెక్‌పై రైతుల్లో చైతన్యం తీసుకువద్దామని పిలుపు
- వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల అధికారులతో టెలీకాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు



అమరావతి : వ్యవసాయ రంగంలో సమూల మార్పుల ద్వారా సాగును లాభసాటిగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం పలు కార్యక్రమాలను చేపడుతోంది. ఇందులో భాగంగా పంచ సూత్రాల ద్వారా రైతులకు మేలు చేసే కార్యక్రమాలపై దృష్టి సారించింది. ఈ క్రమంలో ఈ నెల 24 నుంచి కార్యక్రమాలు చేపట్టనుంది. 24వ తేదీ నుంచి 29వ తేదీ వరకు ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రతి రైతు ఇంటికి వెళ్లనున్నారు. డిసెంబర్ 3వ తేదీన రైతు సేవా కేంద్రాల పరిధిలో వర్క్‌షాపులు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అనుబంధ రంగాలు, మార్కెటింగ్ శాఖ అధికారులు పాల్గొననున్నారు. వ్యవసాయ, అనుబంధ రంగాల అధికారులతో పాటు రైతు సేవా కేంద్రాల సిబ్బందితో సహా 10 వేల మందితో ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. అన్నదాతల సంక్షేమం కోసం, సాగు విధానంలో తీసుకురావాల్సిన మార్పులపై మిగతా..2లో


## సీబీఐ కోర్టుకు హాజరైన వైఎస్ జగన్
# వైఎస్సార్సీపీ కార్యకర్తల హల్‌చల్

- నాంపల్లి సీబీఐ కోర్టు వద్ద వైఎస్సార్సీపీ కార్యకర్తల హల్‌చల్
- బేగంపేటలోనూ భారీగా ట్రాఫిక్‌జామ్



వివరాలు 2లో..

## తిరుమల చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



- తిరుచానూరు, తిరుమలలో రాష్ట్రపతి ముర్ము పర్యటన సందర్భంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.
- తిరుచానూరులో కొలువు తీరిన శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు.

## మోదీ, బీజేపీ సిద్ధాంతాలు నచ్చితే ఇంకా పార్టీలో ఎందుకున్నారు శశిథరూర్‌పై షీలాదీక్షిత్ కుమారుడి ఆగ్రహం

- బీజేపీ సిద్ధాంతాలు నచ్చితే వాటినే అనుసరించాలని సూచన
- ఇంకా ఎంపీగా ఉన్నందువల్లే కాంగ్రెస్ పార్టీలో ఉన్నారా? అని ప్రశ్న
- కాంగ్రెస్ పాలన కంటే మోదీ పాలన బాగుందని ఆధారాలతో వివరణ ఇవ్వాలని డిమాండ్



ఢిల్లీ : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర ప్రభుత్వంపై తరుచూ ప్రశంసలు కురిపిస్తున్న సొంత పార్టీ ఎంపీ శశిథరూర్‌పై ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి షీలా దీక్షిత్ కుమారుడు సందీప్ దీక్షిత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన ఇంకా కాంగ్రెస్ పార్టీలో ఎందుకు కొనసాగుతున్నారని ప్రశ్నించారు. బీజేపీ సిద్ధాంతాలు నచ్చితే శశిథరూర్ ఆ పార్టీలో కొనసాగడం సరికాదని అన్నారు. శశిథరూర్ సమస్య ఏమిటంటే ఆయనకు దేశం గురించి పెద్దగా తెలియదని అన్నారు. కాంగ్రెస్ విధానాలకు వ్యతిరేకంగా ఉంటూ, దేశానికి ఎవరైనా మంచి చేస్తున్నారని శశిథరూర్ భావిస్తే వారి సిద్ధాంతాలనే అనుసరించాలని సూచించారు. మిగతా..2లో

## ముఖ్యమంత్రిగా 10వ సారి ప్రమాణస్వీకారం చేసిన నితీశ్ కుమార్...

- పాట్నాలో జరిగిన ప్రమాణస్వీకార కార్యక్రమం
- నితీశ్‌తో పాటు 27 మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం
- సామ్రాట్ చౌదరి, విజయ్ కుమార్ సిన్హాలకు ఉప ముఖ్యమంత్రి పదవులు

### హాజరైన మోదీ, చంద్రబాబు



వివరాలు 2లో..

ఢిల్లీ : జనతాదళ్ (యునైటెడ్) అధినేత నితీశ్ కుమార్ బీహార్ ముఖ్యమంత్రిగా పదోసారి ప్రమాణస్వీకారం చేసి రికార్డు సృష్టించారు. పాట్నాలోని గాంధీ మైదానంలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా,

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాదిరి మేం ఇక్కడ అరెస్టులు చేయడం లేదు



- తెలంగాణలో ఇక కేసీఆర్ అనేది గతం అన్న కోమటిరెడ్డి
- తెలంగాణలో భవిష్యత్తు కాంగ్రెస్‌దే అన్న కోమటిరెడ్డి
- స్థానిక సంస్థల ఎన్నికల్లో 99 శాతం సీట్లు గెలుచుకుంటామని ధీమా
- తాము కక్ష సాధింపు చర్యలకు పాల్పడబోమని స్పష్టీకరణ

హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాదిరి తాము ఇక్కడ అరెస్టులు చేయడం లేదని తెలంగాణ మంత్రి మిగతా..2లో

## సీఎం, కలెక్టర్ల మధ్య
# ఆసక్తికర సంభాషణ..

- సీఎం రేవంత్ రెడ్డి, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరీమా అగర్వాల్ మధ్య ఆసక్తికర సంభాషణ చోటు చేసుకుంది.
- ప్రస్తుతం ఇది సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇంతకీ వారివురి మధ్య జరిగిన ఆ సంభాషణ ఏంటి? వైరల్ అయ్యేంతగా అందులో ఏముందంటే.?



వివరాలు 2లో..

హైదరాబాద్, : తెలంగాణ రాష్ట్రంలో నవంబర్ 19న ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరీమా అగర్వాల్‌తో వర్చువల్ సమావేశం నిర్వహించారు. ఈ వీడియో మీటింగ్‌లో కలెక్టర్.. తాను మాట్లాడదలచుకున్న అంశాన్ని

## బండి సంజయ్, కేటీఆర్‌లకు
# హైకోర్టులో భారీ ఊరట

- ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారంలో బండి సంజయ్‌పై కమలాపూర్ పీఎస్‌లో కేసు నమోదు
- నేడు కేసును కొట్టివేస్తూ హైకోర్టు ఉత్తర్వులు
- కోడ్ ఉల్లంఘించిన అంశంలో కేటీఆర్?పై నమోదైన కేసు కొట్టివేసిన హైకోర్టు



ఢిల్లీ : కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌లకు తెలంగాణ రాష్ట్ర హైకోర్టులో ఊరట లభించింది. వారిపై నమోదైన కేసులను న్యాయస్థానం కొట్టివేసింది. 2023లో పదో తరగతి ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారంలో బండి సంజయ్‌పై కమలాపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కాగా, ఎన్నికల కోడ్ ఉల్లంఘించారనే ఆరోపణలతో కేటీఆర్, గోరటి వెంకన్నలపై సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. రాజకీయ కక్షల కారణంగానే కేంద్ర మంత్రిపై కేసు నమోదు చేశారని బండి సంజయ్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలియజేశారు. కేసు నమోదులో సరైన సెక్షన్లు, మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

# తిరుమల చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

తిరుమల, నవంబర్ 20: భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఇవాళ (గురువారం) మధ్యాహ్నం రేణిగుంట విమానాశ్రయం చేరుకున్నారు. ఈ సందర్భంగా ఏపీ రాష్ట్ర హెూమ్ మంత్రి వంగలపూడి అనిత, టీటీడీ ఉన్నతాధికారులతోపాటు కూటమిలోని పార్టీల నేతలు ఆమెకు ఘనస్వాగతం పలికారు. అనంతరం రోడ్డు మార్గం ద్వారా తిరుచానూరుకు రాష్ట్రపతి చేరుకున్నారు. తిరుచానూరులో కొలువు తీరిన శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత అమ్మవారి తీర్థ ప్రసాదాలను రాష్ట్రపతికి వేద పండితులు అందజేశారు. ఇక రాష్ట్రపతి పర్యటన సందర్భంగా తిరుచానూరులో పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. స్థానికుల రాకపోకలను నిలిపివేశారు. దాంతో స్థానికులు కొంత ఇబ్బంది పడ్డారు. ఇక తిరుచానూరు పర్యటన ముగించుకుని.. సాయంత్రం రోడ్డు మార్గం ద్వారా రాష్ట్రపతి తిరుమల చేరుకుంటారు. రాత్రికి పద్మావతి అతిథి గృహంలో ఆమె బస చేస్తారు. శుక్రవారం ఉదయం శ్రీవెంకటేశ్వర స్వామి వారిని రాష్ట్రపతి దర్శించుకోనున్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన నేపథ్యంలో తిరుమలలో సైతం పటిష్టమైన భద్రతాను ఏర్పాటు చేశారు. తిరుపతి పర్యటన ముగిసిన అనంతరం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్‌కు బయలుదేరి వెళ్లనున్నారు.

# ముఖ్యమంత్రిగా 10వ సారి ప్రమాణస్వీకారం చేసిన నితీశ్ కుమార్...

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహా పలువురు జాతీయ నేతలు హాజరయ్యారు. నితీశ్ కుమార్‌తో పాటు 27 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. బీజేపీ నేతలు సామ్రాట్ చౌదరి, విజయ్ కుమార్ సిన్హా ఉప ముఖ్యమంత్రులుగా బాధ్యతలు చేపట్టారు. ఇటీవల జరిగిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు గాను, నితీశ్ కుమార్ నేతృత్వంలోని కూటమి ఏకంగా 202 సీట్లను కైవసం చేసుకుంది. ఇందులో బీజేపీ 89 స్థానాల్లో గెలుపొందగా, జేడీయూ 85 స్థానాల్లో విజయం సాధించింది. ఈ నేపథ్యంలో ఏర్పాటైన కొత్త మంత్రివర్గంలో బీజేపీ నుంచి 14 మందికి, జేడీయూ నుంచి 9 మందికి చోటు దక్కింది. నితీశ్ కుమార్ దాదాపు 19 ఏళ్లుగా బీహార్ ముఖ్యమంత్రి పదవిలో కొనసాగుతున్నారు. 2000 సంవత్సరంలో తొలిసారి సీఎంగా ఏడు రోజులు మాత్రమే పనిచేసిన ఆయన, ఇప్పుడు పదోసారి ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఎక్స్ వేదికగా నితీశ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. "రాజకీయాల్లో ఎంతో అనుభవం, రాష్ట్రానికి మంచి పాలన అందించిన అద్భుతమైన రికార్డు నితీశ్‌కు ఉంది" అని ఆయన కొనియాడారు.

## మోదీ, బీజేపీ సిద్ధాంతాలు నచ్చితే ఇంకా పార్టీలో ఎందుకున్నారు శశిథరూర్‌పై షీలాదీక్షిత్ కుమారుడి ఆగ్రహం

కాంగ్రెస్ పార్టీ నుంచి ఎంపీ కావడం వల్లే ఇంకా మీరు పార్టీలో ఉన్నారా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలన కంటే మోదీ పాలన బాగుందని, బీజేపీ వ్యూహాలు బాగున్నాయని శశిథరూర్ భావిస్తే అందుకు తగిన ఆధారాలతో వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలా చేయడం లేదంటే ఆయన మోసపూరితంగా వ్యవహరిస్తున్నారనే అర్థమని సందీప్ దీక్షిత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శశిథరూర్ గత కొంతకాలంగా ప్రధానికి, కేంద్రంలోని బీజేపీకి అనుకూలంగా మాట్లాడుతున్న విషయం తెలిసిందే.

## బంగాళాఖాతంలో మళ్లీ అల్పపీడనం! - రాబోయే రోజుల్లో మరింత పెరగనున్న చలి

వాయుగుండంగా మారే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. కొన్ని ప్రాంతాల్లో కనిష్ట ఉష్ణోగ్రతల కన్నా తక్కువ : రాబోయే 48 గంటల్లో ఈ వాయుగుండం పశ్చిమ వాయువ్య దిశలో కదిలి మరింత బలపడి నైరుతి బంగాళాఖాతం ప్రాంతానికి చేరుకునే అవకాశం ఉన్నట్లు తెలిపింది. రాగల రెండు రోజులు రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా రెండు నుండి మూడు డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. రాష్ట్రం మొత్తం చలితో గజగజ : కొద్దిరోజులుగా సాయంత్రం 5 గంటలు అయ్యిందంటే చాలు రాష్ట్రం మొత్తం చలితో గజగజా వణికిపోతోంది. ఉదయం 9 గంటలైనా ఆ ప్రభావం కొనసాగుతూనే ఉంది. రాత్రి నుంచి ఉదయం వరకు చాలా ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు కనిష్ఠ స్థాయికి పడిపోతున్నాయి. ముఖ్యంగా ఉత్తర తెలంగాణలోని కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో 7 డిగ్రీల సెల్సియస్, సంగారెడ్డి 7.1, ఆదిలాబాద్ 7.7, వికారాబాద్ 8.1, రంగారెడ్డి 8.2, కామారెడ్డి 8.5, సిద్దిపేట 8.6, నిజామాబాద్ 8.9, జగిత్యాల 9, మెదక్ 9.3, నిర్మల్ 9.4, మహబూబ్‌నగర్ జిల్లాల్లో 9.9 డిగ్రీల సెల్సియస్‌ల వరకు నమోదవుతున్నాయి. ఈదురుగాలులు వీస్తుండటంతో చలి తీవ్రత : తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా గత పది రోజులుగా చలి తీవ్రత ఉధృతంగా కొనసాగుతుండగా బుధవారం మరింత అధికమైంది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో రాత్రి పూట కనిష్ఠ ఉష్ణోగ్రతలు 8 డిగ్రీల సెల్సియస్‌కు చేరగా మిగిలిన జిల్లాల్లో కూడా దాదాపు అదే పరిస్థితి ఉంది. గరిష్ఠ పగటి ఉష్ణోగ్రతలు కూడా 27.5 డిగ్రీల సెల్సియస్‌కు తగ్గటంతో పొద్దంతా కాస్తా చలితో కూడిన వాతావరణం ఉంటోంది. ఉష్ణోగ్రతల తగ్గుదలకు తోడుగా ఈదురుగాలులు వీస్తుండటంతో ప్రజలు చలి ప్రభావానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గాలిలో పెరిగిన తేమ శాతం : అధిక వర్షాలతో నేలలు చిత్తడిగా మారి గాలిలోని తేమశాతం పెరగటం, ఉత్తర భారతదేశం నుంచి చలి గాలులు వీస్తుండటం, వాతావరణ మార్పుల ప్రభావంతో నవంబరు మాసంలో సాధారణం కన్నా 2 నుంచి 6 డిగ్రీల సెల్సియస్ వరకు ఉష్ణోగ్రతలు తక్కువగా నమోదవుతున్నట్లు శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. సాధారణంగా డిసెంబరు నెలలో చలి అధికంగా ఉంటుంది. కానీ ఈ సీజన్‌లో మాత్రం నవంబరు నెల నుంచే చలి పంజా విసరుతోంది. భౌగోళిక పరిస్థితి వల్ల : తెలంగాణలో శీతల గాలుల తీవ్రత ఎక్కువగా ఉండడానికి అనేక రకాల కారణాలు ఉన్నాయి. ఇందులో ప్రధానమైంది తెలంగాణకు ఉన్న ప్రత్యేకమైన భౌగోళిక పరిస్థితి. ఏపీతో పోలిస్తే తెలంగాణ ఉత్తర, మధ్య భారతదేశానికి కొంచెం దగ్గరగా ఉంటుంది. ఇటీవల ఆ ప్రాంతాల్లో అధిక పీడనం ఏర్పడింది. దాని వల్ల అక్కడి నుంచి చల్లని, పొడి గాలులు దక్కన్ పీఠభూమిపై ఉన్న తెలంగాణ రాష్ట్రం వైపుగా వీస్తున్నాయి. దీంతో చలి తీవ్రత పెరిగింది.

## బండి సంజయ్, కేటీఆర్‌లకు హైకోర్టులో భారీ ఊరట

దర్యాప్తులో పూర్తి వివరాలు లేవని పేర్కొన్న హైకోర్టు, ఈ కేసును కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మరోవైపు, 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారనే ఆరోపణలతో కేటీఆర్, గోరటి వెంకన్నలపై కేసు నమోదైంది. ప్రభుత్వ పథకాల గురించి గోరటి వెంకన్న సచివాలయం ఎదురుగా ఉన్న అమరవీరుల జ్యోతి వద్ద కేటీఆర్‌ను ఇంటర్వ్యూ చేశారని, అనుమతి లేకుండా డ్రోన్ ఎగురవేశారని పోలీసులు పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీకి లబ్ధి చేకూర్చే విధంగా ఇంటర్వ్యూ ఉందని ఎఫ్ఐఆర్‌లో పొందుపరిచారు. అయితే రాజకీయ లబ్ధి కోసం ఈ కేసు నమోదు చేశారని కేటీఆర్ తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారు. ఇరువైపుల వాదనలు విన్న ధర్మాసనం వారిపై నమోదైన కేసును కొట్టివేసింది.

## సీఎం, కలెక్టర్ల మధ్య ఆసక్తికర సంభాషణ..

ఇంగ్లీష్‌లో చెప్పబోయారు. ఇంతలో సీఎం కలుగజేసుకుంటూ.. 'కలెక్టర్ గారూ.. తెలుగులో మాట్లాడండి. తెలుగు వచ్చు కదా?' అని నవ్వుతూ తెలుగు భాషపై తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు. దీనికి కలెక్టర్ నవ్వుతూనే స్పందిస్తూ.. 'వస్తది సర్' అని సమాధానమిచ్చారు. ఆ తర్వాత వీరి సంభాషణ కొనసాగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కలెక్టర్ గరీమా అగర్వాల్‌ల మధ్య జరిగిన ఈ సరదా సంభాషణ ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో తెగ వైరల్ అవుతోంది. దీనిపై నెటిజన్లు భిన్నరకాలుగా స్పందిస్తూ రకరకాలుగా కామెంట్లు చేస్తున్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాదిరి మేం ఇక్కడ అరెస్టులు చేయడం లేదు



కోమటిరెడ్డి వెంకట రెడ్డి అన్నారు. తమ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడదని స్పష్టం చేశారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణలో ఇకపై కేసీఆర్ అనేది గతమని ఆయన అన్నారు. ఆయన శకం ముగిసిందని, భవిష్యత్తు అంతా కాంగ్రెస్ పార్టీదేనని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పాలన కొనసాగుతుందని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో 99 శాతం స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ఆయన అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కయ్యాయని, ఈ విషయం ప్రజలకు అర్థమైంది కాబట్టే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించిందని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ ఆమోదం తెలిపిన విషయంపై మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, తాము ఎలాంటి కక్ష సాధింపు చర్యలకు పాల్పడబోమని స్పష్టం చేశారు. కక్ష సాధింపు చర్యలకు పాల్పడితే ప్రతిపక్షమంతా ఎప్పుడో జైలులో ఉండేదని ఆయన వ్యాఖ్యానించారు. ఫార్ములా ఈ-కారు రేసు కేసులో రాజకీయ జోక్యం లేదని అన్నారు. చట్ట ప్రకారమే ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. ప్రతిపక్షాల నేతల విచారణలో తమ ప్రమేయం ఉండదని తేల్చి చెప్పారు.

# విశాఖ కార్ల షోరూమ్‌లో అగ్నిప్రమాదం - ఎగసిపడిన మంటలు

మొదటి పేజి తరువాయి

మరో రెండు కార్లు పాక్షికంగా దగ్ధమయ్యాయి. నాలుగు ఫైరింజిన్లతో అగ్నిమాపక సిబ్బంది మంటలార్పారు. మద్దిలపాలెం నుంచి ఇసుకతోటకు వెళ్లే జాతీయ రహదారి సమీపంలో వంశీ ఫంక్షన్ హాల్ కింద ఈ కార్ల షోరూమ్ ఉంది. ఐదంతస్తుల భవనంలోని గ్రౌండ్ ఫ్లోర్‌లో విద్యుదాఘాతం కారణంగా ఈ ప్రమాదం జరిగింది. తుక్కు దుకాణంలో అగ్నిప్రమాదం: విశాఖలోని మధురవాడ ప్రాంతంలో అగ్ని ప్రమాదం జరిగింది. స్థానిక కొమ్మాది సమీపంలోని దేవిమెట్ట ప్రాంతంలో ఉన్న ఓ తుక్కు దుకాణంలో అకస్మాత్తుగా మంటలు ఎగసి పడ్డాయి. ఇవి అక్కడి ప్లాస్టిక్ వస్తువులకు అంటుకోవడంతో మంటల తీవ్రత పెరిగింది. దీంతో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగలు అలముకున్నాయి. స్థానికులు భయాందోళనకు గురయ్యారు.

### విశాఖ కార్ల షోరూమ్‌లో అగ్నిప్రమాదం - ఎగసిపడిన మంటలు

సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలికి చేరుకున్నారు. ఎగసిపడుతున్న అగ్నికీలలను అదుపులోకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు. పీఎం పాలెం పోలీసులు పరిస్థితిని సమీక్షించారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. ?తుక్కు దుకాణాన్ని మధురవాడ ప్రియదర్శిని కాలనీకి చెందిన




శామ్యూల్ అనే వ్యక్తి నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. విశాఖ ఇసుకతోటలో ఓ బహుళంతస్తుల భవనంలో అగ్ని ప్రమాదం జరిగింది. ఈ భవనంలోని ఒక ప్రముఖ కార్ల షోరూమ్?లో మండల వ్యాపించాయి. ఉదయం 6 గంటల ప్రాంతంలో భవనం నుండి దట్టమైన పొగ రావడంతో స్థానికులు ,భవన వాచ్మెన్ అప్రమత్తమయ్యారు. వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. హుటా హుటిన సంఘటన ప్రాంతానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది, సుమారు మూడు గంటల పైగా కష్టపడి మంటల్ని అదుపు చేశారు. 'సుమారు ఉదయం 7 గంటల సమయంలో సమాచారం అందింది. వెంటనే విశాఖపట్నం అగ్నిమాపక సిబ్బంది ప్రమాదం జరిగిన ప్రదేశానికి వచ్చారు. ప్రమాద తీవ్రత బట్టి ఇతర ఫైర్? స్టేషన్లకి సమాచారం ఇచ్చాం. సుమారు 7 అగ్నిమాపక వాహనాలను ఏర్పాటు చేశాం. పరిస్థితిని అదుపులోకి తీసుకున్నాం.' – రేణుకయ్య విశాఖ జిల్లా ఫైర్ అధికారి మంటలు వ్యాపించిన భవనంలో కార్ల షోరూం ఉండటం కార్ల మరమ్మతు నిమిత్తం వినియోగించిన వ్యర్థ పదార్థాలు ఉండడం మంటలు వ్యాప్తికి దోహదపడ్డాయని అగ్నిమాపక శాఖ అధికారులు అంటున్నారు. సెల్లార్?లో ప్రమాదం జరగడం వల్ల ఫైర్ ఫైటింగ్ కి ప్రతికూల వాతావరణం ఇబ్బంది పెట్టిందని చెప్పారు. ప్రమాదం జరిగిన భవనంలో ఒక జిమ్ ఉండడం ఆ సమయంలో పదిమంది జిమ్ములో ఇరుక్కుపోవడంతో జిమ్ములోని సామాగ్రితో అద్దాలు బద్దలు కొట్టి వారిని బయటికి తీసుకొచ్చినట్టుగా ఫైర్ అధికారులు చెప్తున్నారు. సుమారుగా 14గు పైగా అగ్నిమాపక శాఖ వాహనాలు ఈ ఫైర్ ఫైటింగ్ లో పాల్గొన్నాయి. విద్యుత్ ఘాతం వల్ల ప్రమాదం జరిగింది, అనడంతో ఈపీడీసీఎల్ అధికారులు ప్రమాదం జరిగిన భవనాన్ని పరిశీలించారు. ఈ ప్రమాదంతో నగరంలోని భవనందారులు జాగ్రత్తలు తీసుకోవాలని. ఫైటింగ్ పరికరాలతో ఉంచుకోవడం భవనాల్లో వ్యర్థ పదార్థాలని పోగు చేసి ఉంచడం లాంటి ప్రక్రియలు చేయకూడదని హెచ్చరిస్తున్నారు. 'భవనంలో నుంచి దట్టమైన పొగలు రావడంతో స్థానికులను అప్రమత్త చేశాం. జిమ్?లో ఉన్న వారు భయాందోళనలో ఉండడంతో ఏం చేయాలో తెలియని పరిస్థితిలో ఉన్నారు. వారిని డంబుల్స్?తో అద్దాలను పగ్గాలగొట్టామని చెప్పాం. దాంతో భవనంలో లోపల వ్యాపించి ఉన్న దట్టమైన పొగ బయటకు వచ్చింది.'

# సీబీఐ కోర్టుకు హాజరైన వైఎస్ జగన్ - వైఎస్సార్సీపీ కార్యకర్తల హల్‌చల్

మొదటి పేజి తరువాయి

అమరావతి : అక్రమాస్తుల కేసులో వైఎస్సార్సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం జగన్ సీబీఐ ప్రత్యేక కోర్టుకు హాజరయ్యారు. న్యాయమూర్తి ఎదుట విచారణకు వచ్చారు. విజయవాడ నుంచి బేగంపేట ఎయిర్‌పోర్టుకు వచ్చి అక్కడి నుంచి నాంపల్లిలోని కోర్టుకు ఆయన చేరుకున్నారు. మరోవైపు వైఎస్సార్సీపీ నేత పేర్ని నాని, మరో ముగ్గురు నేతలను కోర్టు లోపలికి పోలీసులు అనుమతించలేదు. దీంతో వారు గేట్ వద్దే ఆగిపోయారు. ఈ కేసులో 2013 సెప్టెంబర్ నుంచి జగన్ బెయిల్‌పై ఉన్నారు. ఇప్పుడు కూడా వ్యక్తిగత హాజరు నుంచి తనకు మినహాయింపు ఇవ్వాలని ఆయన కోరగా సీబీఐ తీవ్రంగా వ్యతిరేకించింది. ఆరేళ్లుగా జగన్ కోర్టుకు ప్రత్యక్షంగా హాజరు కావడం లేదని, ఈ కేసుల్లో డిశ్చార్జి పిటిషన్లపై రోజువారీ విచారణ జరుగుతున్నందున ప్రత్యక్షంగా హాజరవ్వాలని సీబీఐ తెలిపింది. దీంతో ఈ నెల 21లోగా వ్యక్తిగతంగా హాజరవ్వాలని కోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఒకరోజు ముందే ఆయన కోర్టుకు హాజరయ్యారు.

### సీబీఐ కోర్టుకు హాజరైన వైఎస్? జగన్ - వైఎస్సార్సీపీ కార్యకర్తల హల్?చల్

వివేకా కుమార్తెను పలకరించని జగన్ : వివేకా హత్య కేసులో సీబీఐ దర్యాప్తు కొనసాగించే పిటిషన్‌పై వాదనలకు సునీత హాజరయ్యారు. ఈ కేసులో నిందితులు వైఎస్ భాస్కర్‌రెడ్డి, అవినాష్ రెడ్డి, శివశంకర్ రెడ్డి వాదనలు వినిపించారు. అదే సమయంలో అక్రమాస్తుల కేసులో జగన్ కోర్టుకు హాజరయ్యారు. ఒకరికొకరు ఎదురపడ్డా సునీతను చూసి కూడా జగన్? పలకరించకపోవడం చర్చనీయాంశంగా మారింది. ఒకే కుటుంబానికి చెందిన బాధితులు, నిందితులు ఒకేసారి కోర్టుకు హాజరయ్యారంటూ పలువురు అభిప్రాయపడ్డారు. రోడ్డుపై నినాదాలు : జగన్ నాంపల్లిలోని సీబీఐ కోర్టుకు హాజరుతో అక్కడికి చేరుకున్న వైఎస్సార్సీపీ కార్యకర్తలు అత్యుత్సాహం ప్రదర్శించారు. కోర్టు సమీపంలో రోడ్డుపై గుంపులుగా చేరి నినాదాలు చేశారు. '2029లో రప్పా రప్పా' అంటూ రాసి ఉన్న బ్యానర్లు ప్రదర్శించారు. వైఎస్సార్సీపీ శ్రేణుల హల్‌చల్‌తో ఆ మార్గంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. అంతకుముందు బేగంపేట ఎయిర్‌పోర్టు వద్దకు ఆయన చేరుకోవడంతో పెద్దఎత్తున వైఎస్సార్సీపీ కార్యకర్తలు అక్కడ హల్‌చల్ చేశారు. దీంతో బేగంపేటలో భారీగా ట్రాఫిక్ స్తంభించింది. పెద్ద సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. దీంతో పలువురు వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. అనంతరం పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. అంతకుముందు వైఎస్సార్సీపీ కార్యకర్తలు విమానాశ్రయంలోకి ప్రవేశించేందుకు ఒకేసారి యత్నించడంతో పోలీసులు లాఠీఛార్జ్ చేశారు. విధిలేక నేడు కోర్టుకు : సీబీఐ కోర్టు అనుమతితో గత నెల జగన్ యూరప్



పర్యటనకు వెళ్లారు. తిరిగి వచ్చాక కోర్టు ఎదుట హాజరుకావాలని న్యాయస్థానం షరతు విధించింది. యూరప్ నుంచి తిరిగి వచ్చిన జగన్ వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలని లేదా ఆన్ లైన్? ద్వారా హాజరు అయ్యేందుకు అనుమతి ఇవ్వాలని సీబీఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై సీబీఐ అధికారులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అక్రమాస్తుల కేసులో జగన్ ఆరేళ్లుగా కోర్టుకు హాజరు కావడం లేదని సీబీఐ పీపీ కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఈ కేసుల్లో డిశ్చార్జ్ పిటిషన్లపై రోజువారీ విచారణ జరుగుతున్నందను జగన్ హాజరు అయ్యేలా ఆదేశించాలని కోర్టును కోరారు. సీబీఐ వాదనను పరిగణలోకి తీసుకున్న సీబీఐ కోర్టు నవంబర్ 21వ తేదీ లోపు నేరుగా విచారణకు రావాలని ఆదేశించింది. దీంతో జగన్ విధిలేని పరిస్థితుల్లో ఇవాళ కోర్టుకు హాజరయ్యారు.

# ఈ నెల 24 నుంచి రైతన్నా, మీకోసం: 10 వేలమందితో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

మొదటి పేజి తరువాయి




ముఖ్యమంత్రి ప్రకటించిన పంచ సూత్రాలపై రైతులకు అవగాహన కల్పించే అంశంపై టెలీకాన్ఫరెన్స్‌లో ఆయా శాఖలకు దిశానిర్దేశం చేశారు. ఈ మేరకు రాష్ట్రంలో క్షేత్ర స్థాయిలో నిర్వహించాల్సిన కార్యక్రమాలకు సంబంధించిన షెడ్యూల్ ప్రకటించారు. ఈ కార్యక్రమానికి 'మీకోసం రైతన్నా' పేరుతో కార్యక్రమాలు నిర్వహించనున్నారు. రైతు సేవా కేంద్రాల్లో పనిచేసే సిబ్బంది ఈ కార్యక్రమంలో కీలక భూమిక పోషించనున్నారు. ఈ సందర్భంగా టెలీకాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ "గత 7 నెలలుగా రైతులను, వ్యవసాయాన్ని ముందుకు తీసుకువెళ్తున్నాం. ఇప్పటికే అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ కింద దాదాపు 46.50 లక్షల మందికి పైగా రైతులకు రెండు విడతలుగా రూ.14 వేలు జమ చేశాం. రెండు విడతల్లో కలిపి రూ.6,310 కోట్లు రైతులకు చెల్లించాం. బిందు సేద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. పొలం పిలుస్తోంది కార్యక్రమం కూడా చేపట్టాం. ఇలాంటి వాటితో పాటు వ్యవసాయాన్ని మరింత అభివృద్ధి చేయడం ద్వారా అన్నదాతలకు మరింత మేలు చేకూర్చేలా పంచ సూత్రాలను ప్రకటించాం. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వాల మద్దతు అనే అంశాలతో పంచ సూత్రాల విధానాన్ని చేపట్టాం. ఈ పంచసూత్రాలను ప్రతి రైతుకే కాకుండా రైతు కుటుంబ సభ్యులకు కూడా అవగాహన కల్పించాలి. రైతులతో పాటు పాడి రైతులు, పౌల్ట్రీ, గొర్రెల పెంపకం దారులు, ఆక్వా, ఉద్యాన, సెరీ కల్చర్ రైతులకూ అవగాహన కల్పించాలి. ఈ కార్యక్రమాన్ని రైతు సేవా కేంద్రాల్లోని సిబ్బంది ముందుండి చేపట్టాలి. దీంతో పాటు వర్క్‌షాప్‌లు కూడా నిర్వహించాలి. ప్రతి రైతు సేవా కేంద్రాల్లో యాక్షన్ ప్లాన్ చేయాలి" అని పేర్కొన్నారు.

### ప్రకృతి సేద్యం: అగ్రిటెక్ విధానాలతో కలిగే లాభాలు వివరించాలి

రైతులకు వ్యవసాయం గిట్టుబాటు అయ్యేలా ఆధునిక పద్ధతుల ద్వారా పంటలకు మరింత విలువ జోడించేలా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఇంటింటికీ వెళ్లి వివరించాలని అన్నారు. శాస్త్రీయ వ్యవసాయంతోనే రైతుకు గిట్టుబాటు అవుతుందని, ప్రకృతి సేద్యాన్ని మరింతగా ప్రోత్సహిస్తున్నట్లు వెల్లడించారు. దీని వల్ల భూసార రక్షణతో పాటు ఆరోగ్యం కూడా బాగుంటుందని ముఖ్యమంత్రి అన్నారు. ఇప్పటికే ఆయా ఉత్పత్తులకు సర్టిఫికేషన్‌తో పాటు ట్రేసబిలిటీ చేస్తున్నామని, రైతు బజార్లలోనూ ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను మరింత ప్రోత్సహించాలని అన్నారు. కడపలో ప్రకృతి సాగును కూడా పరిశీలించానని, ఆ సాగు రైతులు చాలా సంతృప్తిగా ఉన్నారని పేర్కొన్నారు. ప్రైవేట్ ఎరువుల దుకాణాల కంటే గ్రోమోర్ కేంద్రాల్లోని ఎరువుల ధర తక్కువగా ఉందని అన్నారు. "రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గాలి. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేస్తే ఉత్పత్తులకు మేలు కలుగుతుంది. రైతుల ఏ పంటలు సాగు చేశారు, వారికి ఎటువంటి సాయం కావాలనేది నేరుగా తెలుసుకోవాలి. సాగులో పురుగుమందుల వినియోగం వల్ల జరిగే నష్టాలను రైతులకు స్పష్టంగా అర్థమయ్యేలా వివరించాలి. దీంతో పాటు తక్కువ వినియోగం వల్ల కలిగే లాభాలను, సేంద్రీయ సేద్యం ద్వారా పండించిన ఉత్పత్తులకు విదేశాల్లో డిమాండ్ ఏ స్థాయిలో ఉందనేది వివరించాలి. పూర్తి వాటర్ మేనేజ్మెంట్ ద్వారా రిజర్వాయర్లను నింపగలిగాం. అలాగే సమర్థ నీటి నిర్వహణ, భూసార పరీక్షలు, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం ఇస్తున్న మద్దతు వంటి విషయాలను రైతులకు చెప్పాలి" అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఈ టెలీకాన్ఫరెన్స్‌లో మంత్రి అచ్చెన్నాయుడు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థుల చేతిలోనే భవిష్యత్తు, కష్టపడితేనే విజయం మీ సొంతం

2వ రోజు కుప్పం నియోజక వర్గం పర్యటనలో భాగంగా పరమ సముద్రం గ్రామంలో నారా భువనేశ్వరి పర్యటించారు. కస్తూర్భా గాంధీ బాలికల పాఠశాల, గురుకుల పాఠశాలలను సందర్శించారు. కేజీబీవీ నుంచి గురుకుల పాఠశాలకు విద్యార్థులతో కలిసి ఆటోలో ప్రయాణించారు. అనంతరం సామగుట్టపల్లిలో విలువల బడి కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకుముందు కస్తూర్భా పాఠశాలలో విద్యార్థులతో ముఖాముఖిలో పాల్గొని వారితో కలిసి భోజనం చేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి భువనేశ్వరి మాట్లాడారు.

### విజయానికి షార్ట్ కట్ లేదు

"పిల్లల భవిష్యత్ బాగుండాలని తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తారు. వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మీపై ఉంది. ఆటపాటతో పాటు కెరీర్‌పై కూడా విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. కష్టపడకుండా విజయం రాదు. విద్యార్థి దశ నుంచే లక్ష్యంతో ముందుకెళితే అద్భుతాలు సృష్టించవచ్చు. ఎన్టీఆర్, అబ్దుల్ కలామ్, ధీరూభాయ్ అంబానీ, చంద్రబాబు వంటి వారంతా ఎంతో కష్టపడి ఉన్నత స్థానాలకు చేరుకున్నారు. చంద్రబాబు గారు చిన్నతనంలో 6 కిలోమీటర్లు నడిచి స్కూల్‌కు వెళ్లేవారు. నాకు తల్లిదండ్రులే స్ఫూర్తి. మా నాన్నగారు ఎంతో కష్టపడి పైకి వచ్చారు. చిన్న వయసులో ఇంటింటికీ వెళ్లి పాలు అమ్మేవారు. ఆ తర్వాత స్కూల్ కి వెళ్లి చదువుకునే వారు.



ఎంతోమంది తల్లిదండ్రులు స్థోమత లేకపోయినా వారి శక్తికి మించి పిల్లలను చదివిస్తున్నారు. వారు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని విద్యార్థులకు నారా భువనేశ్వరి సూచించారు. అలాగే విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపైనా దృష్టి పెట్టాలని, క్రీడల్లో రాణించే విద్యార్థులకు సహాయం చేయటానికి ఎన్టీఆర్ ట్రస్ట్ ఎప్పుడూ ముందుంటుందని అన్నారు. కస్తూర్భా విద్యాలయానికి 20 కంప్యూటర్లు, నర్సింగ్ విద్యార్థులకు అవసరమైన పరికరాలు అందేలా ఏర్పాట్లు చేస్తామని" నారా భువనేశ్వరి హామీ ఇచ్చారు.

### పిల్లలను విలువలతో పెంచాలి

"విలువల బడి వ్యవస్థాపకులు లెనిల్ గారిని నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. విద్యార్థులకు విద్యతో పాటు నైతిక విలువలు, సామాజిక బాధ్యత నేర్పించి బాధ్యత కలిగిన పౌరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ బడులను ఏర్పాటు చేయడం గొప్ప విషయం. నా చిన్నతనంలో స్కూల్లో మోరల్ సైన్స్ ఒక సబ్జెక్ట్ గా ఉండేది. ఇప్పుడు మళ్లీ పాఠశాలల్లో ఆ సబ్జెక్ట్ తీసుకొచ్చిన మంత్రి నారా లోకేశ్‌కు నా అభినందనలు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు క్లోజ్ అనే బోర్డులు పెట్టడం చాలా సంతోషదాయకం. నేటి సమాజంలో విలువలు తగ్గిపోతున్నాయి. టెక్నాలజీని చెడు కోసం ఉపయోగిస్తున్నారు. పిల్లల పెంపకంలో తల్లుల పాత్ర కీలకమైంది. చిన్నతనంలోనే విలువలు, సంస్కారం నేర్పాలి. పిల్లల ఆసక్తి గమనించి అందులో రాణించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలి. నారా లోకేశ్ ప్రజాసేవలో బిజీగా ఉండటంతో మా మనుమడు దేవాన్ష్ చదువు, క్రీడల విషయాలు బ్రాహ్మణినే స్వయంగా చూసుకుంటుంది. అప్పట్లో చంద్రబాబు గారు రాజకీయాల్లో బిజీగా ఉండటంతో లోకేశ్ పెంపకం బాధ్యత తానే తీసుకున్నాన"ని నారా భువనేశ్వరి తెలిపారు.

# వాట్సప్ ద్వారా ధాన్యం కొనుగోళ్లు

వాట్సప్ ద్వారా రైతుల నుంచి ధాన్యం కొనుగోలు సేవలు అందిస్తున్నామన్న

మంత్రి నాదెండ్ల - ఫోన్ నంబర్ కేటాయించినట్లు వెల్లడి

అమరావతి : రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత సులభతరం చేస్తూ, రైతుల సమయం వృథా కాకుండా వాట్సాప్ ద్వారా సేవలు అందిస్తున్నామని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. దీనికి 73373 59375 నెంబర్?ను కేటాయించామని అన్నారు. ధాన్యం అమ్మదలచిన రైతులు ఈ నెంబర్?కు హాయ్ అని సందేశం పంపగానే ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ద్వారా ప్రత్యేక వాయిస్?తో సేవల వినియోగంపై మార్గదర్శకం చేస్తుందని తెలిపారు. రైతు మొదట తన ఆధార్ నెంబర్ నమోదు చేసిన తరువాత తన పేరును ధృవీకరించాల్సి ఉంటుందని, అనంతరం ధాన్యం అమ్మదలచిన కొనుగోలు కేంద్రం పేరును ఎంచుకోవాల్సి ఉంటుందని మంత్రి వెల్లడించారు. తరువాత ధాన్యం అమ్మదలిచిన తారీఖుకు సంబంధించి 3 ఆప్షన్లు ఇస్తారని దానిలో ఏదో ఒక తేదీని నిర్ణయించుకోవాల్సి ఉంటుందని చెప్పారు. అనంతరం సమయాన్ని కూడా నిర్ణయించుకోవాలని, ఆ తర్వాత ఎలాంటి రకం ధాన్యం అమ్మదలిచారో ప్రత్యేక ఆప్షన్ ఉంటుందని వివరించారు. అనంతరం వచ్చే సందేశంలో ఎంత మేర ధాన్యం బస్తాల రూపంలో అమ్మదలిచారన్నది అక్కడ నమోదు చేయాల్సి ఉంటుందని మంత్రి నాదెండ్ల తెలిపారు. అనంతరం ఓ ప్రత్యేక సందేశం ద్వారా రైతులకు తన ధాన్యం అమ్మకం స్లాట్ బుక్ అయినట్లు షెడ్యూల్ చేయబడిన కూపన్ కోడ్ వస్తుందని మంత్రి తెలిపారు.

# సంపాదకీయం

## బిహార్ తీర్పు ఏ మార్పులకు సంకేతం

బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను మీరు ఎలా పరిగణిస్తున్నారు? దేశ రాజకీయాలలో రాబోయే మార్పుల స్వరూప స్వభావాలకు చిహ్నంగానా? బిహార్ ఓటర్ల తీర్పును మీరు అలా చూడాలనే మీడియా అభిలషిస్తోంది సుమా! చకితపరిచిన, అదరగొట్టిన ఆ ప్రజా తీర్పు కేవలం ఒక రాష్ట్ర ప్రజల తీర్పు మాత్రమే కాదు, దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ జైత్రయాత్ర పునరారంభానికి ఒక నాంది కూడా. ఇదిగో, ఈ సానుకూల కథనానికి ఒక విరుద్ధ దృక్కోణం కూడా ఉన్నది: ఎన్నికలు అర్థం పర్థం లేనివి. ఎన్నికలలో పాల్గొని, దగాకోరు ఎన్నికలకు శాసనసమ్మతి కల్పించడం ద్వారా ఎన్డీఏ ప్రభుత్వ నిరంకుశాధికార పాలనను మీరు సవాల్ చేయలేరని బిహార్ నిరూపించింది. ఈ రెండు అభిప్రాయాలలో సత్యమూ ఉన్నది, కట్టుకథా ఉన్నది. రాజకీయ వాస్తవికత గురించి విస్తృత, దీర్ఘకాలిక, లోతైన అవగాహనపైనే ఈ సత్యాసత్యాలు ఆధారపడి ఉన్నాయి. 2024 సార్వత్రిక ఎన్నికల అనంతరం దేశ రాజకీయ ప్రస్థానంలో 'బిహార్ అసెంబ్లీ ఎన్నికల తీర్పు ఒక ముఖ్యమైన మలుపు' అన్న భావనకు మూడు అంచనాలు ప్రాతిపదికగా ఉన్నాయి: ఒకటి%-% ఆ తీర్పు అనూహ్యమైనదిబీ రెండు%-% ప్రబల రాజకీయ ధోరణులను విచ్ఛిన్నం చేసిందిబీ మూడు%-% ఆగామి రాజకీయ పరిణామాలకు ప్రాతినిధ్యం వహిస్తోంది. ఈ మూడూ సందేహాస్పదమైనవే. నిశితంగా పరిశీలిద్దాం. తొట్ట తొలుత మనం గుర్తించవలసిన వాస్తవం: బిహార్ రాజకీయ ప్రస్థానం విశాల భారతదేశానికి కాదు కదా, ఇరుగు పొరుగు హిందీ రాష్ట్రాల రాజకీయ ప్రస్థానానికి కూడా ప్రాతినిధ్యం వహించదు. ఉత్తర భారతావనిలో ఒక సమస్థాయి భాగస్వామితో పొత్తు పెట్టుకోవడానికి బీజేపీకి తప్పనిసరి అయిన ఏకైక రాష్ట్రం బిహార్. ఆ రాష్ట్రంలోని రాజకీయాల వైచిత్రి పొరుగు రాష్ట్రమైన జార?ండ్‌లోనే ఏ మాత్రమూ ప్రతిబింబించదు. ఇక బెంగాల్‌ను బిహార్ ధోరణులు ప్రభావితం చేయడమనేది జరగని మాటబీ రెండు%-% బిహార్ అసెంబ్లీ ఎన్నికల తీర్పు గత ఏడాది లోక్‌సభ ఎన్నికల ఫలితాలను తారుమారు చేయలేదు. బిహార్‌లో ఎన్డీఏ తన ప్రాబల్యాన్ని కొనసాగించింది. 174 అసెంబ్లీ నియోజక వర్గాలలో ఎన్డీఏ, ప్రత్యర్థి కూటమి మహాగఠ్ బంధన్ (ఎమ్‌జీబీ)పై 8 శాతం ఓట్ల ఆధిక్యతతో తిరుగులేని ముందంజలో ఉన్నది. ఇప్పుడు అసెంబ్లీ ఎన్నికల తుది ఫలితాలు ఆ ఆధిక్యతను మరింతగా పెంచాయేకానీ ఏ మాత్రమూ తగ్గించలేదు. రాష్ట్ర శాసనసభలోని 243 సీట్లలో 202 సీట్లను కైవసం చేసుకోవడమనేది నమ్మశక్యంగా కనిపించనప్పటికీ ఎమ్‌జీబీపై 1.2 శాతం పాయింట్ల అదనపు ఓట్ల ఆధిక్యత మూలంగానే అంత అత్యధిక సంఖ్యలో సీట్లను ఎన్డీఏ గెలుచుకోగలిగింది. లోక్‌సభ ఎన్నికల అనంతరం జరిగిన హర్యానా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో ప్రతిపక్షాలు ఘోరంగా ఓడిపోయాయి. ఈ దృష్ట్యా బిహార్‌ను ఆ రాష్ట్రాల సరసన చేర్చకూడదు. బిహార్ రాజకీయాల మౌలిక వాస్తవాలను అర్థం చేసుకున్నవారికి అసెంబ్లీ ఎన్నికల తీర్పు ఊహించనిదేమీ కాదు. 2005 నుంచీ మూడు ప్రధాన పార్టీల%-% ఆర్‌జేడీ, జేడీ(యూ), బీజేపీ%-%లలో రెండు పార్టీల సంకీర్ణం, (2020లో మినహా) మంచి మెజారిటీతో గెలుస్తూ వస్తూన్నది. సాధారణ వాస్తవం ఏమిటంటే ప్రత్యర్థి ఎమ్‌జీబీ కంటే ఎన్డీఏ చాలా పెద్ద రాజకీయ సంకీర్ణం. గత అసెంబ్లీ ఎన్నికలలో సాధించుకున్న ఓట్ల శాతాన్ని బట్టి చూస్తే ఎన్డీఏకు 5 పాయింట్ల ఆధిక్యత ఉన్నది. ఎన్డీఏ సామాజిక సంకీర్ణం కూడా ఎమ్‌జీబీ సామాజిక సంకీర్ణం కంటే చాలా పెద్దది. 32 శాతంగా ఉన్న ఎమ్‌జీబీ ప్రధాన మద్దతుదారులు (ముస్లింంయాదవ్), ఎన్డీఏకు 28 శాతం ప్రధాన మద్దతుదారులైన (అగ్రకులాలుం కుర్మీంకుష్వాహంబనియా/ తెలింపాశ్వాన్) సామాజిక వర్గాల కంటే అధికమే. అయితే ఎమ్‌జీబీకి సహాయక మద్దతుదారులుగా 10శాతం (మల్లాంరవిదాసింతన్తి / పాన్) సామాజిక శ్రేణుల జన సంఖ్య, ఎన్డీఏ వైపు మొగ్గే 20 శాతం హిందూ ఈబీసీల కంటే తక్కువ. అంతేకాకుండా ఆ పదిశాతం సామాజిక శ్రేణులలో విధిగా ఎమ్‌జీబీకే ఓటు వేసే నిబద్ధత కూడా తక్కువే. ఎన్డీఏకు మొదటి నుంచీ అనుకూలతలు ఉన్నాయనేది స్పష్టం. సామాజిక సమీకరణాలను మార్చడం లేదా సమస్త కులాల వారినీ ఆకట్టుకునే విధంగా ప్రభావదాయక ప్రచారాన్ని నిర్వహించడం ద్వారా పరిస్థితులను తనకు అనుకూలం చేసుకునే విషయంలో ఎమ్‌జీబీకి మరింత బరువు బాధ్యతలు ఉన్నాయి. ఈ దిశగా ప్రతిపక్ష కూటమి కొన్ని ప్రయత్నాలు చేయక పోలేదు. ఆర్థికంగా వెనుకబడిన తరగతుల వారికి ప్రభుత్వోద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చింది. అయితే చాలా ఆలస్యంగా ఇచ్చిన ఆ హామీలు చాలా స్వల్ప ప్రభావాన్ని మాత్రమే చూపాయి. వివిధ పెన్షన్ పథకాల కింద చెల్లించే మొత్తాలను పెంచడమే కాకుండా విద్యుత్ చార్జీలను తగ్గించడంతో పాటు ప్రతి మహిళకు రూ.10 వేలు చెల్లించడం ఎన్డీఏ విజయానికి విశేషంగా దోహదం చేసింది. ముఖ్యమంత్రి నితీశ్కుమార్ తొలుత అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మహిళా ఓటర్లను తిరుగులేని మద్దతుదారులుగా చేసుకోవడానికి చేసిన వివిధ ప్రయత్నాలు కూడా బాగా కలిసివచ్చాయి. ఈ వాస్తవాలతో పాటు నితీశ్‌కుమార్ విషయంలో ప్రభుత్వ వ్యతిరేకత తక్కువగా ఉండడం కూడా ఎన్డీఏ ఘన విజయానికి దోహదం చేసింది. రాష్ట్రీయ జనతాదళ్, కాంగ్రెస్ ప్రతి విషయంలోనూ విఫలమయ్యాయని, బీజేపీ చాలా నైపుణ్యంతో వ్యవహరించిందని మనం భావించనవసరంలేదు. తీర్పు కలిగించిన విస్మయం, దిగ్భ్రాంతి మీడియా కల్పించినవే. ఎన్డీఏ సర్కార్ మళ్లీ గెలవడంపై పలువురు విమర్శకులకు కలిగిన దిగ్భ్రాంతి సరైన ప్రతిస్పందన కాదని నేను భావిస్తున్నాను. బిహార్ పరిణామాలను సుదూర ప్రదేశాలలో ఉండి, సామాజిక మాధ్యమాల ద్వారా గమనిస్తున్న వారికి ఎమ్‌జీబీ ముందంజలో ఉన్నదనేది తప్పుడు భావనే అని చెప్పి తీరాలి. సరే, బిహార్ ఎన్నికల అంతిమ ఫలితం అనుమానాలకు

## నియామకాల వైకుంఠపాళీ!

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీపీఎస్సీ) గ్రూప్2 పోస్టులకు 201516లో చేసిన ఎంపికలు రద్దయ్యాయి. తప్పుడు మూల్యాంకనంతో చేసిన ఎంపికలు చెల్లవని మంగళవారం హైకోర్టు ఇచ్చిన తీర్పు కొందరికి మోదం, మరికొందరికి ఖేదం మిగిల్చింది. జీవితంలో నిరుద్యోగ పర్వం సంక్లిష్టమైనది. ఎవరో కొందరు అదృష్టవంతులకు తప్ప దాన్నుంచి తప్పించుకోవటం సులభమేం కాదు. ఎలాగోలా దాటామనుకున్నంతలోనే, ఉద్యోగం వచ్చిందని సంబరపడేలోగానే అవకతవకలో, అవినీతో బయటపడి నియామకాలు రద్దుకావటం ఇటీవలి ధోరణి. పశ్చిమ బెంగాల్‌లో 2016లో పాఠశాల సర్వీస్ కమిషన్ నిర్వహించిన పరీక్షల్లో కుంభకోణం చోటుచేసుకోవటంతో దాదాపు 26,000 మంది టీచర్ల నియామకాలు రద్దయ్యాయి. తొమ్మిదేళ్లపాటు ఉపాధ్యాయులుగా పనిచేసినవారు తిరిగి నిరుద్యోగులు కావటం ఎంత వైపరీత్యం! తప్పు చేసిన వారిని శిక్షించాలి తప్ప తమనెలా ఇళ్లకు పంపుతారని కొందరు చేసిన వినతిని సర్వోన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. అయితే సక్రమంగా ఎంపికైనవారు కొత్త ఎంపిక ప్రక్రియ పూర్తయ్యే వరకూ కొనసాగవచ్చని వెసులుబాటిచ్చింది. అంటే అందరికందరూ నిరుద్యో గులై మళ్లీ తమ సత్తా చాటుకోవాలి. తెలంగాణ హైకోర్టు తీర్పు కొంతమేర నయం. గ్రూప్%-%2 పరీక్ష రద్దు కాలేదు. పునర్మూల్యాంకనం మాత్రమే జరుపుతారు. అయితే ఇన్నాళ్లూ ఉద్యోగస్తులుగా ఉన్నవారికి మళ్లీ ఫలితాలు వెలువడేవరకూ ఏం జరుగు తుందోనన్న గుబులు వెన్నాడుతుంది. అటు అప్పట్లో అవకాశాలు చేజారిన వారిలో ఆశలు చిగురిస్తాయి. నియామక బాధ్యతలు చూసే సంస్థలు అత్యంత జాగరూకతతో మెలగకపోతే, నిబంధనలను పాటించకపోతే యువతకు ఇలాంటి కష్టాలు తప్పవు. 1,032 పోస్టులకు 2016 నవంబర్‌లో జరిగిన పరీక్షల్లో జరిగిన అవకతవకలపై ప్రభుత్వం నియమించిన సాంకేతిక కమిటీ 2017లో సిఫార్సులు చేసింది. వాటిని శ్రద్ధగా అమలు చేస్తే వివాదమే తలెత్తేది కాదు. ఆ విషయంలో మొదట సింగిల్ జడ్జి బెంచ్, అటుతర్వాత ద్విసభ్య ధర్మాసనం తీర్పులిచ్చినా అందుకు విరుద్ధంగా జరగటం వల్లే పునర్మూల్యాంకనం చేయాలని జస్టిస్ భీమపాక నగేశ్ ధర్మాసనం ఆదేశించాల్సి వచ్చింది. శ్రద్ధగా చదువుకుని పట్టభద్రులైనా ఉద్యోగ నియామకాలకు నిర్వహించే పరీక్షల్లో సైతం కృతార్థులైతే తప్ప నిరుద్యోగ పర్వాన్ని దాటడం అసాధ్యం. ఇందుకోసం అమ్మానాన్నల్ని వదిలి, నగరాల్లో ఉండే కోచింగ్ సెంటర్లను ఆశ్రయిస్తారు. స్థోమతకు మించి వేలాది రూపాయలు వెచ్చించి, తినీ తినకా రాత్రింబగళ్లు కష్టపడతారు. తీరా ఆ పరీక్షలు లాటరీ లాంటివి. శ్రద్ధపెట్టి చదివిన అంశాలు రాకపోవచ్చు. అంత ముఖ్యం కాదనుకున్నవి పరీక్ష పత్రంలో ప్రత్యక్షమై సవాలు చేస్తాయి. వీటికి నియామక సంస్థల నిర్లక్ష్యం తోడైతే చెప్పేదేముంది? ఇస్తున్న ప్రశ్నపత్రం, దానికి జోడించాల్సిన ఓఎంఆర్ షీట్‌లపై నిర్వాహకులకే అవగాహన కొరవడితే అభ్యర్థులకూ, ఇన్విజిలేటర్లకూ ఏం చెబుతారు? అప్పటికప్పుడు పరీక్ష హాల్‌లో ఏదో ఒకటి నిర్ణయించి అమలు చేయించటం వల్ల అంతిమంగా నష్టపోయేదెవరు? అభ్యర్థి వ్యక్తిగత వివరాల విషయంలో చిన్న చిన్న పొరపాట్లుంటే మన్నించవచ్చని, పార్ట్%-%బిలోని ప్రశ్నలకు సంబంధించి జవాబులకు వైట్‌నర్ వాడినా, తుడిచే ప్రయత్నంచేసినా మూల్యాంకనం చేయొద్దని కమిటీ చేసిన సిఫార్సునే పాటించాలని హైకోర్టు ద్విసభ్య ధర్మాసనం చెప్పినా బేఖాతరు చేయటం సరైందేనా? తమ ఇష్టానుసారం మూల్యాంకనం కానిచ్చి, నియామకాలు పూర్తి చేయటం సమస్యాత్మకమవుతుందని, అర్హులైనవారికి అన్యాయం జరుగుతుందని కమిషన్‌కు తెలియదా? నాలుగైదేళ్లుగా ఉద్యోగాలు చేస్తున్నవారు కమిషన్ నిర్వాకం వల్ల నియా మకాలు రద్దయి, అయోమయంలో పడ్డారు. దిద్దుబాట్లకూ, వైట్‌నర్ వినియోగానికీ, డబుల్ బబ్లింగ్‌కూ పాల్పడినవారూ మళ్లీ పరీక్షల సాగరంలో ఈదక తప్పదు. మొదటే అన్నీ సక్రమంగా పాటించి మూల్యాంకనం పూర్తిచేసి ఫలితాలు ప్రకటించివుంటే ఇంతమంది నిరాశా నిస్పృహల్లో కూరుకుపోయేవారు కాదు. కమిషన్‌లో జవాబుదారీ తనం కొరవడటం వేలాది మందికి శాపం.

## ఎగ్జిట్ పోల్స్ ఎందుకు విఫలమయ్యాయి.. బిహార్ ఫలితాలు లేవనెత్తిన ప్రశ్నలు..

బిహార్ రాష్ట్ర ఎన్నికల ఫలితాలు.. దేశ ప్రజలు, రాజకీయ విశ్లేషకులు ఊహించిన దానికంటే కొంత భిన్నంగా ఉన్నాయి. ఈ ఎన్నికల ఫలితాలు అనేక ప్రశ్నలను లేవనె త్తాయి. ఆ రాష్ట్రంలో ఎన్డీయే కూటమి స్పష్టమైన మెజారిటీ సాధిస్తుందని ఆరు ఎగ్జిట్ పోల్స్ సర్వేలు తేల్చగా, వీటి అంచ నాలను తలకిందులు చేస్తూ, ఎన్డీయే కూట మి 243 సీట్లకు 202 సీట్లు సాధించడం, ప్రతిపక్ష కూటమి మహాగఠ్‌బంధన్ కేవలం 35 సీట్లతో ఢీలా పడిపోవడం ఈ దేశ రాజకీయ విశ్లేషకు లను ఆశ్చర్య చకితులను చేసింది.

### అసమానతల అగాధంలో భారత విద్యా వ్యవస్థ

మోడీని నిరంతరం వ్యతిరేకించే మేధావులను, అమెరికన్ డీప్ స్టేట్ వ్యూహాలను అమలు చేసేవారిని ఈ ఎన్నికల ఫలితాలు మరింత నిరాశ, నిస్పృహలకు గురిచేశాయి. జేడీయూ ఆధ్వర్యంలో 15 సంవత్సరాలుగా నితీష్ కుమార్ ముఖ్యమంత్రి పదవిలో ఉన్నారు. కూటములను మార్చి మార్చి జతకట్టడంలో ఆయన దిట్ట. అయితే, ఆయన ప్రభుత్వంపై ప్రజలకు కొంత వ్యతి రేకత ఉండవచ్చు కానీ ఆయన పరిపాలన విధానాలను దగ్గరుండి చూసిన వారికి ఆయన సుశాసన్ బాబే! ఈ నమ్మకమే నాలుగవసారి అసెంబ్లీ ఎన్నికలలో ఆ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పట్టడానికి దోహద పడిందంటే అతిశయోక్తి కాదేమో. నూట ఒక్క సీట్లకు పోటీ చేసి 85 సీట్లు సాధించడం మామూలు విషయం కాదు.

### వృద్ధాప్యం శాపం కాదు.. ప్రకృతి ధర్మం, జీవిత జ్ఞానం

### కలిసొచ్చిన ముస్లిం- యాదవ ఫార్ములా..

దేశంలో అనేక రాష్ట్రాల్లోని రాజకీయ పరిస్థితులను పరిశీలిస్తే, ఒక పార్టీ ముఖ్యంగా ప్రాంతీయ పార్టీ రెండుసార్ల కంటే ఎక్కువ అధికారంలో ఉండలేదు. అలాంటిది హింస, దౌర్జన్యం కుల ఘర్షణలు, మత ఘర్షణలకు బిహార్ పెట్టింది పేరు. అటువంటి రాష్ట్రాన్ని 15 సంవత్సరాలు ఎటువంటి అవినీతి, బంధుప్రీతి మరకలు అంటకుండా పరిపాలన చేయడం ఆషామాషీ విషయం కాదు. బీజేపీ నాయకులు ప్రతిపక్షంలో ఉన్నా, కూటమి ప్రభుత్వంలో కొనసాగినా బాధ్యతాయుతంగా వ్యవహరించడమే ఇందుకు ప్రధాన కారణమని దేశ హితైషుల అభిప్రాయంగా మనం భావించాలి. ఇక ప్రజలు ఇచ్చిన తీర్పును జీర్ణించుకోవడం చేతగాని కొంతమంది మేధావులు ఎన్నికల ఫలితాలపై తప్పుడు విశ్లేషణ చేయడం మొదలు పెట్టారు. ఓట్లు, సీట్లు, ఎన్నికల కమిషన్ అంటూ విశ్లేషించడం మొదలెట్టారు.

### ప్రభుత్వ బడులను కాపాడుకోలేమా?

### ఉద్యోగ హామీ కాదు.. నగదు జమ కావాలి!



ఇక దేశ రాజకీయ పార్టీల భావజాలాలను విశ్లేషిస్తే బీజేపీతో పొత్తు పెట్టుకునే పార్టీలకు ముస్లిం ఓటర్లు ముఖం చాటేస్తారనేది అక్షర సత్యం. కానీ ముస్లిం- యాదవ్ ఫార్ములా బిహార్‌లో ఎప్పటికీ పనిచేస్తోంది. ఇక ఎన్నికల ముందు నితీష్ కుమార్ ప్రభుత్వం ముఖ్యమంత్రి మహిళా యోజన కింద పదివేల రూపాయల నగదును మహిళల అకౌంట్‌లోకి జమ చేయడం కలిసి వచ్చిన విషయమని కొంతమంది విశ్లేష కులు తేల్చారు. ఎన్నికల ఉచిత హామీలలో మహాగఠ్‌బంధన్.. ఎన్డీఏ కూటమికి ఏమీ తీసిపోలేదు. ప్రతి కుటుంబానికి ఒక ప్రభుత్వ ఉద్యోగం అనే హామీ కంటే, సంవత్సరానికి రూ.10,000 ఇవ్వడం ఎక్కువ ప్రభావం చూపుతోందా?

### బిహార్ ప్రజల తీర్పులో దాగిన రాజకీయ సందేశం..

### ఓటింగ్ పెరగడం వెనక..

ఇక ఈ ఎన్నికల్లో ఓటు శాతం పెరగడం వెనుక ఎవరు ఉన్నారనే విషయం చాలామందికి అర్థం కాదు. ఈ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని జాతీయవాద సంస్థల కార్యకర్తలు దాదాపు లక్ష సమావేశాలు నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ఓటును సద్వినియోగం చేసుకోవాలని చైతన్యపరిచారు. సాధారణంగా సామాన్య ప్రజలు ఓటింగ్ బూతుకు వచ్చి ఓటును సద్వినియోగం చేసుకుంటారు. విద్యావంతులు, ఉన్నత వర్గాల వారు ఓటుకు దూరంగా ఉంటారు. ఈసారి బిహార్‌లో ఈ పరిస్థితి మారింది. ఉచిత హామీల అమలు కంటే రాష్ట్ర అభివృద్ధి జరగాలని రాష్ట్ర హితాన్ని కోరే ప్రజలు ఓటింగ్‌లో క్రియాశీలక పాత్ర పోషించారు. పైగా జాతీయవాద భావజాలం దేశంలో పెరుగుతున్న తరుణంలో బిహార్ ఓటర్లు కూడా ఇందులో భాగస్వాములయ్యారు. సర్ ప్రక్రియ ద్వారా అక్రమ వలసదారుల ఓట్ల బెడద ఈ ఎన్నికలలో ప్రభావం చూపలేదు.

### పశ్చిమబెంగాల్‌పై ప్రభావం చూపుతుందా?

ఇక హిందూ ఓటు బ్యాంకు కన్సాలిడేట్ అయింది అనే వాదన కూడా తప్పే. బిహార్‌లో ఎన్డీయే అఖండ విజయం పశ్చిమబెంగాల్ ఎన్నికలపై ప్రభావం చూపుతోందని విశ్లేషకులు చెప్పే అభిప్రాయాలు నిజం కాకపోవచ్చు! బిహార్ పరిస్థితులు వేరు. పశ్చిమ బెంగాల్ పరిస్థితులు వేరు. ఆ రాష్ట్రంలో అక్రమ చొరబాటుదారులను సక్రమ భారతీయులుగా మార్చడంలో కమ్యూ నిస్టులు, కాంగ్రెస్ వాళ్లు, టీఎంసీ వాళ్లు సర్వశక్తులు ఒడ్డారు. ఎన్నికల్లో అక్రమ చొరబాటుదారుల ఓట్లు ప్రధాన పాత్ర పోషిస్తాయనే విషయాన్ని లోతుగా విశ్లేషిస్తే ఈ వాస్తవం బయటపడుతుంది.

## పత్తి రైతుపై కత్తి



రైతుభరోసా రాదు. రుణమాఫీ కాదు. యూరియా దొరకదు. గోనె సంచులకూ కొరత. ఇలా రైతన్నలను అడుగడుగునా అరిగోస పెడుతున్నాయి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లు. ఏ సాయం అందకపోయినా, సొంతంగా పెట్టుబడి సమకూర్చుకొని, ఆరుగాలం కష్టపడి పంట పండించి అమ్ముదామని మార్కెట్‌కు పోతే కొనే నాథుడే దొరకడు. దీని ఫలితంగా అన్నదాతలు, మరీ ముఖ్యంగా పత్తి రైతులు ఆగమాగం అయిపోతున్నారు. మద్దతు ధర అస్థిరంగా ఉండటం, ప్రకటించిన ధర కూడా ఇవ్వకపోవడం రైతులపాలిట శాపంగా మారుతున్నది. ఇటు రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి, అటు కేంద్రప్రభుత్వ రైతు వ్యతిరేక వైఖరి, వెరసి చెంపదెబ్బ గోడదెబ్బ అన్నట్టుగా తయారైంది పత్తి రైతు పరిస్థితి. పత్తి కొనుగోలు విషయంలో రైతులకు అండగా నిలవాల్సిన కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) అడుగడుగునా కొర్రీలు వేస్తున్నది. నిరుడు మద్దతు ధర క్వింటాలుకు రూ.7,521 కాగా రైతుకు దక్కింది రూ.5,500 మాత్రమే. అంటే రూ.2,000 కోత కింద పోయింది. ఈ ఏడాది మద్దతు ధర రూ.8,100కు పెంచినట్టు చెప్తున్నప్పటికీ రైతు చేతికి వచ్చేది రూ.6,000 మాత్రమే. సీసీఐ స్వయంగా మద్దతు ధర పూర్తిగా చెల్లించనప్పుడు ప్రైవేటు వ్యాపారి మా త్రం ఎలా చెల్లిస్తాడని అనుకుంటాము. గతంలో పత్తి కొనుగోళ్లలో జరిగిన అవకతవకల నివారణకు సీసీఐ ప్రవేశపెట్టిన నిబంధనలపై జిన్నింగ్ మిల్లులు తీవ్రంగా ప్రతిఘటిస్తుండటంతో పత్తి కొనుగోళ్లకు అడ్డంకులు ఏర్పడ్డాయి. టెండర్ల ప్రక్రియకు బ్రేకులు పడి పత్తి రైతు దిక్కుతోచని పరిస్థితిలో పడ్డాడు. ప్రభుత్వాల నిర్లక్ష్యంతో విలవిలలాడుతున్న పత్తి రైతుకు యాప్ రూపంలో మరో గండం వచ్చిపడింది. కపాస్ కిసాన్ యాప్ ద్వారానే కొనుగోళ్లు జరుపుతామని సీసీఐ షరతు పెట్టింది. చాలామంది రైతుల వద్ద ఇప్పటికీ స్మార్ట్ ఫోన్లు లేవు. పైగా రాష్ట్రమంతటా, ముఖ్యంగా పత్తిరైతులు ఎక్కువగా ఉండే ఆదిలాబాద్ వంటి ప్రాంతాల్లో సరైన మొబైల్ నెట్‌వర్క్ అందుబాటులో లేదు. దీంతో రిజిస్ట్రేషన్ నుంచి అమ్మకం దాకా సమస్యలు వెన్నాడాయి. యాప్ కనెక్ట్ కాకపోతే ప్రైవే టు వ్యాపారులే గతి అనే పరిస్థితి నెలకొన్నది. కాంటాలు కదలవు. మద్దతు ధర లభించదు. ఈలోగా వానలు, వరదలు ముంచెత్తడంతో పత్తిబేళ్లు తడిసి అసలుకే ఎసరు వస్తున్నది. ఇంకోవైపు ఎకరాకు సగటున 13 క్వింటాళ్లు కొంటామన్న సీసీఐ చివరి నిమిషంలో చెప్పాపెట్టకుండా ఎకరాకు 7 క్వింటాళ్లకు తగ్గించడంతో రైతుల నెత్తిన పిడుగుపడింది. గతిలేక ప్రైవేటుకు, అదీ అడ్డికి పావుశేరుకు అమ్ముకోక తప్పని పరిస్థితి తెచ్చిపెట్టారు. తేమ శాతం ఎక్కువగా ఉందనో, రంగు మారిందనో ఇష్టారాజ్యంగా ధర చెల్లిస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గతంలో 22 శాతం తేమ ఉన్న పత్తిని కొనుగోలు చేసేలా కేంద్రంపై ఒత్తిడి తెచ్చింది. ఇప్పుడు 12 శాతం ఉంటేనే నాసిరకం అంటూ ధర తగ్గిస్తున్నారు. పంట దిగుబడి సమయంలో, మార్కెట్‌కు తరలించే సమయంలో వర్షాలు, తుఫానులు రావడం తెలిసిందే. తద్వారా తేమశాతం కొంచెం పెరగడమూ సహజమే. ఈ నేపథ్యంలో రైతు పట్ల కనీస సానుభూతితో వ్యవహరించాల్సిందిపోయి కొర్రీలతో చుక్కలు చూపించడం ఏ మాత్రం సమర్థనీయం కాదు. ఇతర రాష్ట్రాల్లోనూ యాప్ కారణంగా పత్తి రైతులు యాతనలు పడ్డారు. పంజాబ్ రైతులైతే ఈ యాప్ తమకొద్దని తిరస్కరించారు. దేశంలో పత్తి మార్కెట్ తీవ్రమైన కుదుపులు ఎదుర్కోవడం మరో సమస్య. అమెరికా టారిఫ్ యుద్ధం నేపథ్యంలో భారత రైతుల ప్రయోజనాలను ఎట్టిపరిస్థితుల్లో కాపాడి తీరుతానని బీరాలు పలికిన ప్రధాని నరేంద్ర మోదీ పత్తిపై దిగుమతి సుంకాన్ని 11 శాతం నుంచి సున్నా కు తగ్గించడం రైతుకు చివరి శరాఘాతమైంది. ఈ యూటర్న్ ఫలితంగా అమెరికా, బ్రెజిల్ నుంచి విదేశీ పత్తి వరదలా వచ్చిపడుతుంటే స్వదేశీ పత్తి ధర లేక వెలవెలబోతున్నది. తెల్లారి లేస్తే అధిష్ఠానం ముందు మోకరిల్లేందుకు ఢిల్లీకి చక్కర్లు కొట్టే సీఎం రేవంత్‌రెడ్డి పత్తి రైతుల సమస్యలపై బడేభాయ్‌ని ఒప్పించే ప్రయత్నమేదీ చేయడం లేదు. ఇటు అధికారాన్ని నిలబెట్టుకునేందుకు తంటాలు పడుతూ, అటు ఢిల్లీకి మూటలు మోయడంలో బిజీగా గడుపుతున్న రాష్ట్ర సర్కారు పత్తి కొనుగోళ్ల సమస్యపై పూర్తి అలసత్వం చూపుతున్నది. సీసీఐ రెండుసార్లు టెండర్లు పెడితే మిల్లుల యాజమాన్యాలు ఎగ్గొట్టాయి. దాంతో విధిలేక మూడోసారి పిలవాల్సి వచ్చింది. ఈలోగా పుణ్యకాలం గడిచిపోతూనే ఉన్నది. జిన్నింగ్ మిల్లులకు, సీసీఐకి మధ్య అనుసంధానంతో వ్యవహరించి సమస్య పరిష్కారానికి కృషి చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం చేతులు ముడుచుకోవడంతో దేశమంతటా ఒప్పందాలు కుదిరినా ఇక్కడ మాత్రం ఆలస్యమైంది. వీటన్నిటి ఫలితంగా సిరులు తెస్తుందనుకున్న తెల్ల బంగారం ఉరులు పేనుతున్నది. ఆశలు కోల్పోయిన పత్తి రైతులు పిట్టల్లా రాలిపోతున్నారు. అన్నిరకాలుగా ఆశలు అడుగంటడంతో పత్తి రైతులు రోడ్డెక్కి ధర్నాలు చేయాల్సి వచ్చింది. బీఆర్ఎస్ నేతలు రైతుల వెన్నంటే ఉంటూ, ధైర్యం చెప్పడమే కాకుండా వారి ఆందోళనలకు మద్దతిచ్చి వారితోపాటుగా ధర్నాల్లో పాల్గొని లాఠీ దెబ్బలు తింటున్నారు. సర్కార్‌ను అడుగడుగునా నిలదీస్తూ, కొనుగోళ్లు జరిపేలా కొరడా ఝళిపిస్తున్నారు. ప్రైవేటు వ్యాపారుల మీద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చూపే ప్రేమలో లేశమైనా రైతుల మీద చూపితే ఈ పరిస్థితి వచ్చేది కాదు.

## మహిళలు ఆర్థిక అభివృద్ధే లక్ష్యంగా డెయిరీ ఏర్పాటు

### ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి.



పరకాలకదిలించే వార్త/ నవంబర్ 20 : హనుమకొండ భవాని నగర్ లోని తన నివాసంలో పరకాల మహిళా పాల డైరీ పై అధికారులు పరకాల మహిళా పాల ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య లిమిటెడ్ కార్యవర్గ సభ్యులతో పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరకాల మహిళా డెయిరీ విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు కార్యవర్గ సభ్యులు ప్రతి ఒక్కరూ అంకితభావంతో పని చేయాలని అన్నారు. మహిళలు తలుచుకుంటే సాధించలేనిది అంటూ ఏమీ లేదని, మహిళల ఆర్థికాభివృద్ధి చెందడం ద్వారా ఆ కుటుంబాలు ముందుకెళ్తాయన్నారు. మహిళలు ఐక్యమత్యంగా ఉండి అనేక రంగాలలో విజయవంతంగా ముందుకు వెళ్తున్నారని అన్నారు. మహిళలు పరస్పర సహకారంతో విజయవంతంగా నిర్వహిస్తున్న ములుకనూరు మహిళా డెయిరీ మహిళా శక్తికి నిదర్శనం అని అన్నారు. ములుకనూరు డెయిరీ మాదిరిగానే పరకాల మహిళా డెయిరీ కూడా రానున్న రోజుల్లో విజయవంతంగా నడవాలన్నారు. పాల డెయిరీ నిర్వహణకు పట్టుదలతో పని చేసి స్ఫూర్తిదాయకంగా నిలవాలన్నారు. డైరీలో సభ్యుల సంఖ్య పెరిగే విధంగా అవగాహన కల్పించాలన్నారు.



## రైతులు చాలా నష్టపోయి తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.

### సిబిఆర్ నుండి కుడి, ఎడమ కాలువలకు దిగువ వరకు నీళ్లు వదలాలి

### వెంటనే కాలవలకు నీళ్లు వదలాలి వైకాపా నాయకులు



పులివెందుల కదిలించకదిలించే వార్త/ నవంబర్ 20 ః నుండి రైతులకు కుడి, ఎడమ కాలువలకు నీళ్లు వదలాలని, వర్షాలు లేక పంటలు ఎండగాలి పోతున్నాయని, ఇప్పటికే ఉద్దిపంట పూర్తిగా దెబ్బ తినిందని వైకాపా నాయకులు మాజీ చైర్మన్ రసూల్, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ సర్వోత్తమ్ రెడ్డి , నీలకంఠేశ్వర్ రెడ్డి, గంగిరెడ్డి, ఎల్లారెడ్డి, రఘురాం రెడ్డి లు అన్నారు. ఈ సందర్భంగా వారు గురువారం విలేకరులతో మాట్లాడుతూ సిబిఆర్ నుండి కుడి ఎడమ కాలువలకు వెంటనే ప్రభుత్వం నీళ్లు వదలాలని వారు డిమాండ్ చేశారు. అతివృష్టి అనావృష్టి వలన పంటలు పండినప్పటికీ గిట్టుబాటు ధర లేక రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఇప్పుడున్న పంటలకు నీళ్లు తక్కువై పంటలు వాడు దశలో ఉన్నాయనిసిబిఆర్ నుండి కుడి ఎడమ కాలవలకు నీళ్లు వదలాలన్నారు. రెండు సంవత్సరాల నుండి పంటలు పడక రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు అన్నారు. వెంటనే పి బి సి అధికారులు వెంటనే స్పందించి కాలవలకు నీళ్లు విడుదల చేయాలన్నారు.

## దివ్యాంగుల అలింకో

## ఉపకరణాల వైద్యశిబిరం విజయవంతం.

### ఉపకరణం – దివ్యాంగుల స్వతంత్ర జీవితానికి వరం

### సహిత విద్య జిల్లా కోఆర్డినేటర్ రమణమూర్తి






పులివెందుల కదిలించే వార్త/ నవంబర్ 20 : అంగవైకల్యంతో బాధపడుతున్న దివ్యాంగులకు కృత్రిమఅవయవాలు, త్రిచక్ర వాహనాలు, శ్రవణయంత్రాలు తదితర సహాయ ఉపకరణాలు వరం లాంటివని, ఒక ప్రదేశం నుండి మరోప్రదేశానికి సంచరించడానికి, ఇతరులతో కమ్యూనికేషన్ కొరకు, తమదైనందిన జీవిత వ్యవహారాలు నెరవేర్చుకునేందుకు సహాయ ఉపకరణాలు ఎంతో ఆసరాగా నిలుస్తాయని, ముఖ్యంగా పాఠశాలస్థాయి విద్యార్థులకు ఇతర విద్యార్థులతో సమానంగా విద్యనార్జించేందుకు ఇవి ఎంతగానో ఉపకరిస్తాయని, ప్రతి విభిన్నప్రతిభావంతుడైన విద్యార్థి ఇటువంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని, ఉన్నత విద్యకు చేరుకోవాలని సమగ్ర శిక్ష, సహిత విద్యావిభాగం కడప జిల్లా కోఆర్డినేటర్ రమణమూర్తి పేర్కొన్నారు. భారత ప్రభుత్వ కృత్రిమ అవయవాల తయారి సంస్థ (అలింకో ) సహకారంతో సమగ్ర శిక్ష, సహిత విద్యా విభాగం ఆధ్వర్యంలో పులివెందుల పట్టణంలోని రమణప్పసత్రం ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన సహాయ పరికరాల నిర్ధారణ శిబిరానికి అధ్యక్షత వహించిన రమణమూర్తి, మండల విద్యాశాఖ అధికారులతో కలిసి మెడికల్ క్యాంపును ప్రారంభించారు. అలింకో కాన్పూర్ కు చెందిన వైద్య నిపుణులు దివ్యాంగులకు పరీక్షలు నిర్వహించి, వారికి అవసరమైన సహాయ పరికరాలకు అర్హులైన వారిని గుర్తించి, లబ్ధిదారులను ఎంపిక చేశారు. అర్హులైన దివ్యాంగులకు అతి త్వరలో సహాయ పరికరాల పంపిణీ శిబిరం ఏర్పాటు చేసి ఉపకరణాలను అందజేస్తామని వారు పేర్కొన్నారు. ఈవైద్యశిబిరానికి పులివెందుల నియోజకవర్గ%శీ%లోని ఏడు మండలాల పరిధిలోని 200 మందికి పైగా, పాఠశాల విద్యార్థులయిన దివ్యాంగులు, వారికి విద్యాబోధన చేస్తున్న భవిత స్కూల్ రిసోర్స్ టీచర్లు( ఐఈ ఆర్పిలు) హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అలింకో సంస్థ వైద్యనిపుణులు, సమగ్ర శిక్ష సహితవిద్య జిల్లా కోఆర్డినేటర్ రమణమూర్తి, పులివెందుల మండల విద్యాశాఖ అధికారులు చంద్రశేఖరరావు, రామానాయుడు, దివ్యాంగుల ప్రత్యేక విద్యా సహాయకులు డాక్టర్ ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, సమగ్ర శిక్ష సిబ్బంది మమత, నరసయ్య, వివిధ మండలాల సహిత విద్యా రిసోర్స్ టీచర్లు,పాల్గొన్నారు.

## వైయస్ అవినాష్ రెడ్డి గురించి

## మాట్లాడే స్థాయి ఆదినారాయణ రెడ్డికి లేదు



పులివెందుల కదిలించే వార్త/ నవంబర్ 20 : రాష్ట్రం లో ఎన్ని రాజకీయ పార్టీలు ఉంటే అన్ని పార్టీల కండువాలు మార్చిన ఊసరవెల్లివి నువ్వు అవినాష్ రెడ్డి గురించి మాట్లాడటం సిగ్గు చేటు నువ్వు సూది నారాయణవా లేక సుత్తి నారాయణవా అనేది నీ ఇంట్లో వాళ్ళనే అడుగు, భూపేష్ కు ఇచ్చే విలువ కూటమి ప్రభుత్వం నీకు ఇవ్వడం లేదనే ఫ్రస్టేషన్ లో పిచ్చి పట్టి కారు కూతలు కూస్తున్నావు, వై.యస్. భారతి గురించి పదేపదే విషపు కూతలుకూస్తే చరిత్ర హీనుడి గా అయిపోతావు, ఆదినారాయణ రెడ్డి తస్మాత్ జాగ్రత్త సొంత ఇంట్లో నుంచి సొంత కూటమి లో పార్టీల నాయకుల వరకు శృతిమించిన నీ ఆగడాలతో ప్రతి ఒక్కరి చీత్కారాలతో చీదరింపులతో కచ్చితంగా నువ్వు వినాశనం, విధ్వంసం కాక తప్పదు ఆర్టీపీపీ ఫ్లయాష్, అదానీ, సెయిల్ కంపెనీలలో మోటార్లు, జనరేటర్ దొంగతనాలు, తాళ్ళ ప్రొద్దుటూరు లో పోలీస్ స్టేషన్ కు కేటాయించిన కోట్ల విలువ చేసే స్థలాన్ని కబ్జా చేయడం పలు సిమెంట్ ఫ్యాక్టరీ లలో మరియు కాంట్రాక్టర్ ల దగ్గర నువ్వు, నీ అనుచరులు దందాలకు, కమిషన్ ల కోసం కక్కుర్తి పడి దాడులు చేసే నీకు అవినాష్ రెడ్డి గురించి మాట్లాడే అర్హత ఉందా పులివెందుల ప్రజల గురించి పులివెందుల ప్రాంతం గురించి పదే పదే హేళనగా మాట్లాడే నువ్వు మొన్న ర్యాలీ కి వచ్చిన జనాన్ని చూసి భయం తో పులివెందుల వాళ్ళు మంచి వాళ్ళు గొప్పవాళ్ళు అంటూ యూ టర్న్ రాజకీయాలు చేస్తున్నావ్ వైయస్ కుటుంబం పులివెందుల ప్రజలు వేరు వేరు కాదు, నీకు దమ్ము లేకనే పులివెందుల ప్రజలను బూత్ ల్లోకి రాకుండా ప్రజల ఓట్లు దొంగలించి జెడ్పీ గెలిచామని సంబరాల కంటే రాష్ట్ర స్థాయిలో ఇలాంటి గెలుపు ఎందుకని అవమానాలు ఎదుర్కొన్నారు ఈ సారి వచ్చే ఎన్నికల్లో పులివెందుల ప్రజలు మీకు ఇచ్చే రిటర్న్ గిఫ్ట్ చూసి పులివెందుల లో అడుగు పెట్టడమే కాదు పులివెందుల పేరు ఎత్తాలన్న భయపడే విధంగా గుణపాఠం కచ్చితంగా చెప్తాము.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజాదర్బార్ లక్ష్యం." బిటెక్ రవి





పులివెందుల కదిలించే వార్త/ నవంబర్ 20 : పులివెందుల టీడీపీ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజా దర్బార్ నిర్వహించిన పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బిటెక్ రవి ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా విని, వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకునేలా సంబంధిత అధికారులకు సూచనలు అందజేశారు. ప్రజల నమ్మకానికి నిలబడటం, వారికి అందుబాటులో ఉండి వేగంగా స్పందించడం ప్రజాప్రతినిధిగా నా కర్తవ్యమని భావిస్తూ, ప్రతి పిటిషన్‌ను అత్యంత బాధ్యతతో స్వీకరించి త్వరితగతిన పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నమని బిటెక్ రవి తెలిపారు.

## జిల్లా కు చంద్రబాబునాయుడు పర్యటనలో భాగంగా

## ఏఐటీయూసీ కడప నగర ప్రధాన కార్యదర్శి ఉద్దె. మద్దిలేటి కి

## ముందస్తు నోటీసులు అందజేస్తున్న వన్ టౌన్ సిఐ చిన్న పెద్దయ్య



కడప **కదిలించే వార్త/ నవంబర్ 19 :**కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను నిలబెట్టుకోవాలి భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునః ప్రారంభించాలి. ఆటో కార్మికులకు, హమాలీ కార్మికులకు, స్ట్రీట్ వెండర్స్ కార్మికులకు పెన్షన్స్ తో కూడిన సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి. ఏఐటీయూసీ కడప నగర ప్రధాన కార్యదర్శి ఉద్దె. మద్దిలేటి డిమాండ్ చేసారు.బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కడప జిల్లా పర్యటన సందర్భంగా ఏఐటీయూసీ నేతలకు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు పిలిపించి నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ కడప నగర ప్రధాన కార్యదర్శి ఉద్దె. మద్దిలేటి మాట్లాడుతూ అక్రమ నోటీసులు అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని కూటమి ప్రభుత్వం గుర్తుంచుకోవాలన్నారు. రాష్ట్రంలో కార్మిక సమస్యలను ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నప్పటికీ ఎన్నికల్లో హామీ ఇచ్చినా విశాఖ ఉక్కు ప్రైవేటుపరం చేయమని చెప్పి ఈరోజు విశాఖ ఉక్కు పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికుల పైన స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అనుచిత వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమని వారు మండిపడ్డారు. విశాఖ ఉక్కు పరిశ్రమను ఎన్నికల హామీల మేరకు ప్రైవేట్ పరం కాకుండా చూడాలే తప్ప అక్కడ పనిచేస్తున్నటువంటి కార్మికుల పైన మీ వ్యాఖ్యలు సరికాదన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినటువంటి భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు పునఃప్రారంభిస్తాం అని చెప్పి కూటమి ప్రభుత్వం భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ నియమించారే తప్ప పెండింగ్ లో ఉన్నటువంటి 40 వేలు క్లెయిమ్స్ ను విడుదల చేయకపోవడం సంక్షేమ బోర్డును ఇంతవరకు కార్మికులకు అందుబాటులోకి తీసుకురాకపోవడం దారుణం అన్నారు. గత ప్రభుత్వం ఏదైతే చేసిందో అదే బాటలో కూటమి ప్రభుత్వం కూడా చేస్తుందన్నారు. రాష్ట్రంలో అనేక కార్మిక సమస్యల పైన కార్మిక సంఘాలు పోరాటం చేస్తూ ఉంటే ఆ సమస్యలు పరిష్కరించకుండా ఇలా జిల్లాలకు వచ్చినప్పుడల్లా అక్రమ నోటీసులు అక్రమ అరెస్టులు లతో ఉద్యమాలను ఆపలేరని వారు కూటమి ప్రభుత్వానికి హెచ్చరించారు.

## 15వ డివిజన్లో పర్యటించిన

## డివిజన్ ఇన్చార్జి కొండా సుబ్బయ్య



కడప **కదిలించే వార్త/ నవంబర్ 19 :** కడప నగరంలో 15 డివిజన్ లోని రాజీవ్ గృహాలు పక్కన ఉన్న జగనన్న కాలనీలో 15వ డివిజన్ ఇంచార్జి కొండా సుబ్బయ్య గురువారం పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన కాలనీవాసులు దగ్గరికి వచ్చి మాట్లాడుతూ మాకు ఎటువంటి మౌలిక సదుపాయాలు వాటర్ వీధి లైట్లు రోడ్లు మురికి కాలువలు మొదలగున సదుపాయాలు ఏమీ లేవని ఉన్న మోటార్ కూడా చెడిపోయి నీళ్లు కూడా లేక ఒక్కొక్క విధి కి 600 పెట్టి కొంటున్నాము మేము చాలా ఇబ్బంది పడుతున్నాము అని తెలియజేయగా తక్షణమే అక్కడికక్కడే సంబంధిత అధికారులకు కొండా సుబ్బయ్య ఫోన్ చేసి మాట్లాడగా అధికారులు వీలైనంత తొందరలో ఆ మోటర్ రిపేర్ చేయిస్తామని వారు చెప్పారు. ప్రజలతో మీరు ప్రతి ఇంటికి పన్ను కరెంటు మీటరు వేయించుకోండి అప్పుడు మీకు ఆ ఇంటి పైన పూర్తి హక్కు కలుగుతుంది అలాగే మునిసిపాలిటీ వారిని ఈ మౌలిక సదుపాయాల గురించి అడిగి హక్కు ఏర్పడుతుంది కనుక గవర్నమెంట్ కు పన్ను చెల్లిస్తే హక్కు ఏర్పడుతుంది అని కొండ సుబ్బయ్య అన్నారు.

## అపద్దాలు చాలించి అభివృద్ధి పై దృష్టి పెట్టాలి

### టిడిపి నేతలపై వైసిపి మైనారిటీ నేతల ధ్వజం




కడప **కదిలించే వార్త/ నవంబర్ 19 :** టిడిపి నాయకులు అవాస్తవాలు చెప్పడం మానుకొని అభివృద్ధి పై దృష్టి పెట్టాలని నార్త్ జోన్ మండల అధ్యక్షులు బీహెచ్ ఇలియాస్, రాష్ట్ర మైనారిటీ కార్యద ర్శి షేక్ అలీ అక్బర్, చాక్లెట్ గౌస్ లు హితవు పలికా రు.గురువారం కడపలోని మాజీ డిప్యూటీ సీఎం ఎస్ బి అంజాద్ భాషా కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో వారు మాట్లా డారు.ఇ ప్పుడున్న పరిస్థి తుల్లో తెలుగుదేశం పార్టీ అబద్ధాలు చెప్పే వారికే పెద్దపీ ట వేస్తోందని ఆరోపించా రు.అక్ర మాలు అవినీతి,అబద్ధాలు చేసే వారే టిడిపి లో ఎక్కువగా ఉన్నా రని అన్నారు.తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం విద్యను నాశనం చేస్తే దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి మైనార్టీలకు నాలుగు పర్సెంట్ రిజర్వేషన్ కల్పించి విద్య ఉద్యోగాలలో అవకాశం కల్పించి మైనార్టీలను పేదరికం నుంచి బయటికి తెచ్చా రని చెప్పారు.అదేవిధంగా తమ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాడు, నేడు కార్యక్రమం ద్వారా పేద విద్యార్థు లందరికీ ఉన్నత చదువుకోసం ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టి రాష్ట్రంలోని ప్రతి విద్యార్థి ప్రపం చంతో పోటీపడే విధంగా తయారు చేశారని గుర్తు చేశారు 2019 నుంచి 2024 వరకు ఆంధ్రప్రదేశ్ ఎంత అభివృద్ధి చెందిందో అధికారులను అడిగి తెలుసుకో వాలని హితవు పలికారు మైనార్టీలను ఓటు బ్యాంకు కోసం వాడుకున్నారు తప్ప వారి బతుకులు బాగు చేయడానికి కాదని కొట్టి పారేశారు.తెలుగుదేశం పార్టీలో మైనార్టీలకు ఎప్పటికీ విలువ ఉండదని పేర్కొన్నారు.అధి నాయకుల మెప్పుకోసం తప్పుడు వార్తలను సోషల్ మీడియాలో ప్రచారం చేయవద్దని తెలిపారు. ఆ తప్పుడు వార్తలని నిజమని ఎమ్మెల్యే మాధవి రెడ్డి నోటికి వచ్చినట్టు రెచ్చగొట్టడం సబబు కాదని హితవు పలికారు.కడపను అభివృద్ధి చేసి చూపించాలని అన్నారు. కార్పొరేషన్ 15 ఫైనాన్స్ నిధులతోనే కడపలో అరకొర రోడ్లు వేస్తున్నారు తప్ప చంద్రబాబు నాయుడు నుంచి ఒక్క పైసా తేలేదని విరుచుకుపడ్డారు.రెండు సంవత్సరాల్లో జగన్ కాలంలో చేసిన అభివృద్ధిని సచివాలయంలో అభివృద్ధి బోర్డు పెట్టామని మీకు దమ్ముంటే మీరు తెచ్చిన నిధులను అభివృద్ధిని, సచివాలయం బోర్డులు పెట్టగలరా అని సవాల్ విసిరారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల్లో 50 సంవత్సరాలు పింఛను మహి ళలకు నేలకు 1500 రూపాయలు డబ్బులు, 20 లక్షల ఉద్యోగాలను, నిరుద్యోగ పింఛను, ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో హామీలను మీరు నెరవేర్చారా అని ప్రశ్నించారు కడపలో తెలుగుదేశం పార్టీ వచ్చిన ఈ రెండు సంవత్స రాల్లో మైనార్టీ కుటుంబాలు ఎంతమంది తలాకులు చెప్పారో ఖాజీలనుపై అడగండని అన్నారు. గంజాయిని మత్తుమందును నకిలీ మద్యాన్ని వీధి వీధికి తీసుకపో తున్నది తెలుగుదేశం పార్టీ కాదా అని నిప్పులు చెరిగారు. తమ వైసీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని సెల్ఫీ రూపంలో పెడతాం. మీరు చేసిన అభివృద్ధిని సెల్ఫీ రూపంలో పెట్టగలరా అని ప్రశ్నించారు ఈ సమావేశంలో అలీ అక్బర్ గౌస్ బాషా చాక్లెట్ జిలాన్ అజ్మతుల్లా అహ్మద్ సలీం సాహెబ్ తదితరులు పాల్గొన్నారు

## పసుల శివ కుటుంబాన్ని

## పరామర్శించిన ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



ఆత్మకూరు/**కదిలించే వార్త/ నవంబర్ 19 :** ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామానికి చెందిన స్వేరోస్ నాయకుడు పసుల శివ ఆకస్మిక మరణం పట్ల బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, స్వేరోస్ వ్యవస్థాపకులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. గురువారం ఆయన నీరుకుళ్ల గ్రామానికి చేరుకుని శివ కుటుంబ సభ్యులను పరామర్శించారు. శివ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ప్రవీణ్‌కుమార్, స్వేరోస్ సంస్థ కోసం శివ నిజాయితీతో, అంకితభావంతో పనిచేసిన తీరు గుర్తు చేసుకున్నారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ రాష్ట్ర నాయకులు చింత సదానందం, పుల్ల కిషన్, మంద శ్యామ్, టీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి అర్షం రాజ్‌కుమార్, స్వేరోస్ నాయకులు మంద మనోజ్, తెలూరి సురేష్, ఎల్టూరి సాయి, సుభద్ర శ్యామల, ఒంటరి చక్రీ, బొల్లే మధుకర్, శనిగరం సహజాన్, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అభాగ్యుల ఆకలి తీర్చిన పోలీస్ లైన్ యువకులు

### షేక్ .నూర్ పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం





కమలాపురం **కదిలించే వార్త/ నవంబర్ 19 :** కమలాపురం నగర పంచాయతీ పరిధిలోని పోలీస్ లైన్ లో నివాసముంటున్న షేక్ నూర్ 23వ పుట్టినరోజు సందర్భంగా విందులు వినోదాలకు తన సరదాలను తీర్చుకోవడానికి తన సంపాదన వృథా కాకుండా పుట్టినరోజు నాడు సాటి మనిషి ఆకలి తీర్చాలి అని ఒక మంచి సంకల్పంతో తన స్నేహితులు. ఆదిప్రభురత్నం.ప్రభుకుమార్. నాని. షేక్ జాఫర్. పండులతో కలిసి తన పుట్టినరోజు నాడు అనాధ అభాగ్యుల ఆకలి తీర్చడం గొప్పవిషయం అలాగే సమాజంలో ప్రతి ఒక్కరు విందులు వినోదాలు వ్యసనాలకు మనసరదాలకు ఖర్చు చేయకుండా ఇబ్బందితో బ్రతికే ఇలాంటి వారికి మన వంతు సహాయ సహకారం అందించగలిగితే ప్రతి ఒక్కరూ బాగుంటారని పోలీసుల యువకులు అన్నారు.

## సిఎం చంద్రబాబు మాటల్లో వాస్తవం లేదు

### పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి తులసిరెడ్డి



వేంపల్లె **కదిలించే వార్త/ నవంబర్ 19 :** సూపర్ సిక్స్ హామీలు సూపర్ హిట్ అయ్యాయని, ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని అమలు చేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పిన మాటల్లో వాస్తవం లేదని పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి తులసిరెడ్డి పేర్కొన్నారు. గురువారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజలకు, రైతులకు పచ్చి అబద్ధాలు చెప్పడం హాస్యాస్పదమని అన్నారు. బొంకరా బొంకరా పోలిగా అంటే టంగుటూరి మిరియాలు తాటికాయంత అన్నట్లు ఉంది సిఎం ధోరణి అన్నారు. ప్రధానమైన 3 హామీలు ఇంతవరకు అమలుకే నోచుకో లేదన్నారు. ప్రతి నిరుద్యోగికి నెలకు రూ 3000 చొప్పున నిరుద్యోగ భృతి కింద ఆర్థిక సహాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని చెప్పారు. అధికారంలోకి వచ్చి 17 నెలలైనా రూ 3వేలు కాదు కదా 3రూపాయలు కూడా ఇవ్వలేదని తెలిపారు. ఒక్కొక్క నిరుద్యోగికి రూ 51 వేలును కూటమి ప్రభుత్వం ఎగొట్టిందని చెప్పారు. రాష్ట్రంలో 20 లక్షల మంది నిరుద్యోగులను నమ్మించి మోసగించిందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బిసి ముస్లిం మైనారిటీలకు 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తామని సూపర్ సిక్స్ హామీల్లో చెప్పారని కాని ఇప్పటివరకు అతీగతీ లేదన్నారు. వాస్తవాలు ఇంత స్పష్టంగా కనిపిస్తూ ఉంటే ముఖ్యమంత్రి సూపర్ సిక్స్ హామీలు సూపర్ హిట్ అయ్యాయని, ఎన్నికల హామీలను అన్నిటిని అమలు చేశామని చెప్పడం విడ్డూరం కాక మరేమిటి అని తులసి రెడ్డి ప్రశ్నించారు. కూటమి పాలనలో రైతుల పరిస్థితి దయనీయంగా తయారైందని చెప్పారు. అన్నదాత సుఖీభవ పథకంతో రైతుల ఆర్థిక పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని చెప్పడం హాస్యాస్పదమని తులసి రెడ్డి అన్నారు. ఎడాదికి రాష్ట్ర ప్రభుత్వం రూ 20 వేలు ప్రతి రైతుకు ఆర్థిక సహాయం చేస్తామని చెప్పి అందులో 6000 కోత పెట్టిందని చెప్పారు. లబ్ధిదారుల సంఖ్యలో 7 లక్షల కోత పెట్టిందని తెలిపారు. ఇచ్చేది కూడా మూడు కంతుల్లో అది కూడా కౌలు రైతులకు ఇవ్వడం లేదని మండిపడ్డారు. మాటలు తగ్గించి చేతల్లో రైతులకు, ఆయా వర్గాల ప్రజలకు న్యాయం చేయాలని తులసి రెడ్డి ప్రభుత్వానికి సూచించారు.

## ఏజెన్సీ ద్వారా రిక్రూట్మెంట్

## అయినా వారిని ఆప్కాస్ లో కలపాలి



వేంపల్లె **కదిలించే వార్త/ నవంబర్ 19 :** మ్యాన్ పవర్ కన్సల్టెన్సీ ఏజెన్సీ ద్వారా రిక్రూట్మెంట్ అయినా వారిని ఆప్కాస్ లో చేర్చాలని ఏఐటీఈసి రాష్ట్ర సమితి సెక్రటరీ ఎం. రమేష్ బాబు గురువారం సర్వ శిక్ష అభియాన్ స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కు విన్నవించారు.ఉమ్మడి వైఎస్ఆర్ కడప జిల్లాలో 2015 -16 సంవత్సరంలో అప్పటి మ్యాన్ పవర్ కన్సల్టెన్సీ ఏజెన్సీ ద్వారా రిక్రూట్మెంట్ అయి విధులు నిర్వహిస్తున్నారు. అయితే 40 మంది పనిచేస్తున్న వారికి 6000 వేతనం మాత్రమే ఇస్తున్నారు. పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం లేని పరిస్థితి ఉండేది. అయితే ఆప్కాస్ లో వారిని తీసుకోకపోవడంతో చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. దాదాపు పది సంవత్సరాలుగా ఆప్కాస్ కై ఎదురు చూస్తున్నారని అధికారులు విచారణ జరిపించి ఆప్కాస్ లో చేర్చి తమకు న్యాయం చేయాలని ఏఐటియుసి రాష్ట్ర సమితి కోరుతుంది.

## కూడేరులో ఘనంగా

## ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

### విజేతలకు బహుమతులు అందజేత



కూడేరు, **కదిలించే వార్త/ నవంబర్ 19 :** 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు కూడేరు గ్రంథాలయంలో గురువారం ఘనంగా ముగిశాయి. 14న వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. వారోత్సవాలు సందర్భంగా విద్యార్థులకు వివిధ రకాల పోటీలను గ్రంథాలయ అధికారిని రాధ నిర్వహించారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఆమె బహుమతులను అందజేశారు. సాంకేతిక పరిజ్ఞానం లేని కాలంలో గ్రంథాలయాలు విజ్ఞానాన్ని పెంపొందించడానికి ఎంతగానో దోహద పడ్డాయని ఆమె తెలిపారు. గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొని అందరూ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఆమె సూచించారు కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది ఆరుద్ర, శివమ్మ ,పాఠకులు పాల్గొన్నారు.

# సాయినాధునికి విశేష పూజలు

# ఆలయ ప్రాంగణం దీపాలంకరణ

## ఆలయ అభివృద్ధికి సహకరించండి

## ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య



పులివెందుల అర్బన్ **కదిలించే వార్త/ నవంబర్ 19 :** పులివెందుల పట్టణం పార్నపల్లి రోడ్డు నందు వెలసిన షిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం షిరిడి సాయినాధునికి విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఆలయ అర్చకులు మురళి స్వామి ఆధ్వర్యంలో ఉభయదారులచే తెల్లవారుజామున నుండి షిరిడి సాయినాధునికి కాకడ హారతి పంచామృతాభిషేకం, సహస్రనామార్చన, తదితర పూజ కైంకర్యాల అనంతరం షిరిడి సాయినాధుడు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ప్రతి గురువారం భక్తుల సహాయ సహకారాలతో అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ,ఈ కార్తీకమాసంలో ప్రతిరోజ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉదయము సాయంకాలము దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి దీవెనలు అందుకుంటున్నారని, అన్నదాన కార్యక్రమాలకు భక్తులు ఎవరైనా వస్తురూపమైన ధన రూపేనా సహాయం చేయదలచిన వారు ఆలయంలో సంప్రదించవలెనని తెలిపారు.

### ఆలయ అభివృద్ధికి సహకరించండి

ఆలయ ప్రాంగణంలో ఆలయ అభివృద్ధిలో భాగంగా కళ్యాణ మండపం గదులు వంటి నిర్మాణాలు చేపట్టడం జరుగుతుంది ఎవరైనా దాతలు ముందుకు వచ్చి షిరిడి సాయి బాబా ఆలయ అభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు. సహాయ సహకారాలు అందించిన దాతల పేర్లు ఆలయంలో శిలా పథకం వేయించి శాశ్వతంగా ఉండే విధంగా చర్యలు చేపడతారని తెలిపారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో షిరిడి సాయి సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ మహిళలకు నైపుణ్య శిక్షణా కార్యక్రమం



(తొండూరు **కదిలించే వార్త/ నవంబర్ 20:** డాక్టర్ ఆర్ఎస్ఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తొండూరులోని గ్రామీణ మహిళలకు వివిధ వృత్తులకు సంబంధించిన నైపుణ్యత సాధించడం ఎలా అనే అంశంపై తొండూరులోని డాక్టర్ ఆర్ఎస్ఎస్ రీసెర్చ్ వ్యవసాయ క్షేత్రంలో గురువారం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ ఆర్ఎస్ఎస్ ఫౌండేషన్ చైర్మన్, ఇండిపెండెంట్ సైంటిస్ట్ రామిశెట్టి శివశంకర్ మాట్లాడుతూ గ్రామీణ మహిళలు వివిధ అంశాలలో నైపుణ్యత సాధికారత సాధించాలని పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామాలలో ఆవు పెడ తో ఎన్నో రకాల వస్తువులు తయారు చెసి వాటిని విక్రయించడం వల్ల గ్రామీణ మహిళకు ఆర్థిక స్వయం సమృద్ధి తో పాటు వారు సామజికంగా ఎదగడానికి ఉపయోగపడుతుంది అన్నారు. ఆవు పెడతో దీపాలు, దేవుడి బొమ్మలు,రాఖీలు, పిడకలు, ఇటుకలు, యాంటీ రేడియేషన్ చిప్స్, ఎయిర్ ప్యూరిఫై చిప్స్,దూపం అంతేకాకుండా ఘన జీవామృతం, వంట చెరకు గా ఉపయోగించ వచ్చు అని తెలియజేశారు. ఇవన్నీ పర్యావరణ అనుకూలమైన, ప్రకృతి స్నేహ పూర్వక మైనవనీ,అంతే కాకుండా దీని వలన సాంప్రదాయ గ్రామీణ చేతిపనుల నైపుణ్యం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాల్లో గ్రామీణ మహిళలు స్వయం సహాయక సంఘం మహిళలు పాల్గొన్నారు.

# కుల వృత్తులు స్వయం

# ఉపాధి బలోపేతానికి ప్రభుత్వంకృషి!

## మత్స్యకారులకు ఉచిత చేప పిల్లలపంపిణీ!

## పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



ఆత్మకూర్/ **కదిలించే వార్త/ నవంబర్ 20:** ఆత్మకూర్ : కులవృత్తులు స్వయం ఉపాధికి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు గురువారం ఆత్మకూరు పెద్ద చెరువులో 100% సబ్సిడీపై చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చేప పిల్లలను చెరువులో వదిలారు అనంతరం మత్స్య పారిశ్రామిక సంఘం చైర్మన్ గుండెబోయిన బిక్షపతి ఆధ్వర్యంలోఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ ప్రభుత్వం అందించే చేయూతను మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్ద ఎత్తున చేప పిల్లలను సరఫరా చేస్తూ 100% రాయితీపై ఇస్తున్నామన్నారు.మత్స్యకార జీవన విధానంలో పెను మార్పులు తీసుకు వస్తున్నామని, ప్రత్యక్షంగా మత్స్యకారుల కుటుంబాలను ఆర్థికపరంగా బలోపేతం చేయడమే తమ లక్ష్యమని, పరోక్షంగా మన రాష్ట్రంలో చేపల ఉత్పత్తి పెరుగుతుందన్నారు.ఆత్మకూరు పెద్ద చెరువులో 7 లక్షల 35వేల పిల్లలను విడుదల చేసామన్నారు.పరకాల నియోజకవర్గం లో (227) చెరువులకు గాను మొత్తం (51.98) లక్షల చేప పిల్లలను విడుదల చేస్తున్నట్లు తెలిపారు.ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా ప్రభుత్వం మహిళా సంఘాలకు 60 శాతం సబ్సిడీతో మొబైల్ షిప్ అవుట్లేట్లను ఇవ్వడం జరుగుతుందన్నారు.ప్రభుత్వం అందించే చేయూతను మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రాష్ట్రంలో మత్స్యశాఖ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో డి ఎఫ్ ఓ శ్రీపతి తాసిల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి ఏవో యాదగిరి మత్స్య పారిశ్రామిక సంఘ%శీ% జిల్లా చైర్మన్ బుస్సా మల్లేశం, ఆత్మకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బీరం సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కమలాపురం రమేష్, మాజీ పిఏసిఎస్ చైర్మన్ ఏర్కొండ రవీందర్ గౌడ్ మాజీ ఎంపీపీ మార్క సుమలత రజినీకార్ గౌడ్ మాజీ జెడ్పిటిసి కక్కర్ల రాధిక రాజు మాజీ సర్పంచ్, లు పర్వతగిరి రాజు, నాగెల్లి సామెల్ కంచ రవికుమార్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు బరుపట్ల కిరీటి. గ్రామ పార్టీ అధ్యక్షులు భయ్యా కుమారస్వామి రేవూరి జయపాల్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు వెళదే వెంకటేశ్వర్లు గుండెబోయిన శ్యామ్ ముదిరాజ్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బొజ్జ మైసూరా రెడ్డికి

# ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పలకరింపు



పులివెందుల అర్బన్ **కదిలించే వార్త/ నవంబర్ 20:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కడప జిల్లా పర్యటనలో భాగంగా ఎయిర్పోర్ట్ నందు కడప జిల్లా పార్లమెంటు ప్రధాన కార్యదర్శి బొజ్జ మైసూరా రెడ్డిని ఆత్మీయంగా పలకరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో రైతాంగ సంక్షేమం కోసం చేపట్టిన పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ నిధుల విడుదల కార్యక్రమంలో భాగంగా కడప జిల్లా కమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం పెండ్లిమర్రిలో ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమంలో పాల్గొన్నందుకు కడప ఎయిర్పోర్టుకు చేరుకోగా పలువురు ప్రముఖులు ముఖ్యమంత్రికి స్వాగతం పలుకగా అదే కోవలో బొజ్జ మైసూరా రెడ్డిని చిరునవ్వుతో పలకరించి ముందుకెళ్లారు.

# బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్, లో చేరిక!



ఆత్మకూర్ /**కదిలించే వార్త/ నవంబర్ 20:** ఆత్మకూర్ మండలం పెద్దాపూర్ గ్రామం నుండి పలువురు బి ఆర్ ఎస్ నాయకులు గురువారం ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుండి కార్యకర్తలు కాంగ్రెస్లో చేరుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ అత్యధిక మెజార్టీ స్థానాలు సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్ కక్కర్ల రాధిక రాజు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముదిరాజులను బిసి.ఏ లో చేర్చలి

## మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి నాగేంద్ర



కమలాపురం **కదిలించే వార్త/ నవంబర్ 20:** ముదిరాజులను బిసి–డి నుండి బీసీ.ఏ లోకి మార్చాలని టిడిపి నేత,ముదిరాజు సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పంది నాగేంద్ర తెలిపారు గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ. నవ్యాంధ్రలో అత్యంత వెనుకబడిన ముదిరాజ్ సామాజిక వర్గాన్ని బీసీ డీ నుంచి బీసీ ఏ లోకి చేర్చే విషయాన్ని ప్రభుత్వం క్యాబినెట్లో చర్చించాలనరు, ముదిరాజ్ ల సంక్షేమం కోసం ప్రభుత్వ వెంటనే కార్పొరేషన్ పాలక వర్గాన్ని నియమించాలని ఆయన తెలిపారు ,ముదిరాజ్ లను అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా ప్రభుత్వం ప్రోత్సహించాలన్నారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీల అభ్యున్నతి కి పాటుపడుతుందని ఆదరణ –3 పథకం కింద ముదిరాజులకు ఆధునిక పనిముట్లు అందజేయాలనారు మృతి రాజుల కార్పొరేషన్ కు నిధులు కేటాయించి ముదిరాజులు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు కృషి చేయాలి అన్నారు

# సైబర్ నేరాలపై విద్యార్థి

# దశ నుండి అవగాహన కలిగి ఉండాలి



పులివెందుల **కదిలించే వార్త/ నవంబర్ 20:** పులివెందుల అర్బన్ నవంబర్ 20: సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో పులివెందుల అర్బన్ సీఐ సీతారాం రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. గురువారం పులివెందులలోని మహాత్మా జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ హాస్టల్ నందు అర్బన్ సీఐ సీతారాం రెడ్డి ఆధ్వర్యంలో మొబైల్ వాడకం, సైబర్ క్రైమ్, వాట్సప్ మరియు ఇన్స్టాగ్రామ్ తదితర వాటి వలన సాంకేతిక పరిజ్ఞానంతో ఏ మేరకు ప్రయోజనాలు ఉన్నాయో అంతే మేర దుష్ప్రయోజనాలు కూడా కలవని వీటిని విద్యార్థులు అవగాహన చేసుకుని ముందుకెళ్లాలని, మీ వ్యక్తిగత వివరాలను, బ్యాంక్ ఖాతా వివరాలను, ఆధార్ నెంబర్, పాస్వర్డు మరి ఓటిపిలను ఎవరితోనో పంచుకోవద్దని మొబైల్ వాడకంలో తగు జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ హాస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన గ్రంథాలయవారోత్సవాలు



పులివెందుల అర్బన్**కదిలించే వార్త/ నవంబర్ 20:** పులివెందుల గ్రంథాలయంలో వారం రోజులు పాటు నిర్వహించిన గ్రంథాలయ వారోత్సవాలు గురువారం ఘనంగా ముగిశాయి. 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా గురువారం పులివెందుల శాఖా గ్రంథాలయం ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల (అహోబిలాపురం)లో విద్యార్థులకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పులివెందుల మండల విద్యా శాఖ అధికారి చంద్ర శేఖర్ రావు, మండల విద్యా శాఖ అధికారి –2 రామా నాయుడులు విచ్చేసి విద్యార్థులకు గ్రంథాలయాల విశిష్టత గురించి , గ్రంథాలయం ఉపయోగాలు గురించి చక్కగా వివరించారు. వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులను కృష్ణ కిషోర్ రెడ్డి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి కృష్ణ కిషోర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసుల రెడ్డి, ఉపాధ్యాయులు ప్రసాద్, లక్ష్మి రెడ్డి, అశోక్, అన్వర్ విద్యార్థులు పాల్గొన్నారు.

# సిమెంట్ టాంకర్ బోల్తా డ్రైవర్‌కు స్వల్పగాయాలు



పులివెందుల అర్బన్ **కదిలించే వార్త/ నవంబర్ 20:** తొండూరు మండలం మల్లేల గ్రామానికి సమీపంలో గురువారం సాయంత్రం సిమెంట్ టాంకర్ లారీ బోల్తా పడిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. యర్రగుంట్ల నుంచి బెంగళూరుకు సిమెంట్‌ను తరలిస్తున్న లారీ మలుపు వద్ద అతివేగంతో వెళ్లడం వల్ల నియంత్రణ కోల్పోయి రోడ్డుపక్కకు ఒరిగి బోల్తా పడింది. ప్రమాదంలో డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. తోటి డ్రైవర్లు స్పందించి అతడిని వెంటనే పులివెందుల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. లారీ బోల్తా కారణంగా కొంతసేపు రహదారి రాకపోకలు నిలిచిపోయాయి. అయితే పోలీసులు, గ్రామస్థులు కలిసి వెంటనే మార్గం క్లియర్ చేసి ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు. గ్రామస్థులు మాట్లాడుతూ, "ఈ మలుపు వద్ద లారీలు తరచూ అతివేగంగా రావడం వల్ల ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. వేగనియంత్రణ చర్యలు తీసుకోవాలి" అని డిమాండ్ చేశారు. రహదారిపై స్పీడ్ బ్రేకర్లు, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు.

# జీవితంపై విరక్తి కలిగి ఉరి వేసుకొని మహిళ మృతి



పులివెందుల అర్బన్ **కదిలించే వార్త/ నవంబర్ 20:** జీవితంపై విరక్తి కలిగి షేక్ పర్వీన్ (37) అనే మహిళ ఫ్యానుకు ఉరివేసుకొని మృతి చెందిన సంఘటన పులివెందులలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు పులివెందులకు చెందిన పర్వీన్ కు టిప్పు సుల్తాన్ అనే వ్యక్తితో నాలుగు సంవత్సరాల క్రితం వివాహమైంది. వీరు హైదరాబాదులో కాపురం ఉంటున్నారు.పర్వీన్ సాఫ్ట్వేర్ ఇంజనీరుగా విధులు నిర్వహించేది. పర్వీన్ ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ ఉండేది.అయితే పర్వీన్ తన భర్త టిప్పు సుల్తాన్ తో మనస్పర్ధలతో రెండు రోజుల క్రితం జేఎన్టీయూలో విధులు నిర్వహిస్తూ, కళాశాల క్వార్టర్స్ లో ఉన్న తన సోదరి తాజ్ ఇంటికి వచ్చింది. ఒకపక్క ఆరోగ్య సమస్యలు మరోపక్క భర్తతో మనస్పర్ధలు ఉండడంతో జీవితంపై విరక్తి కలిగి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యానుకు ఉరివేసుకొని మృతి చెందింది. విధులు ముగించుకొని ఇంటికి వచ్చిన తన సోదరి ఎంతసేపటికి తలుపు తీయకపోవడంతో చుట్టుపక్కల ఉన్న వాళ్ల సహాయంతో తలుపులు బద్దలు కొట్టి చూడగా పర్వీన్ అప్పటికే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న సీఐ సీతారామిరెడ్డి ఎస్ఐ సుబహాన్ లు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై తాజ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణలో

# ఖచ్చితమైన నిబంధనలు పాటించాలి

## జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్





అనంతపురం, **కదిలించే వార్త/ నవంబర్ 20:** బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణలో ఖచ్చితమైన నిబంధనలు పాటించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో కాలుష్య నియంత్రణ చర్యలపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు, ల్యాబ్ లు, క్లినిక్లు మరియు డయాగ్నస్టిక్ సెంటర్లు బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణలో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి జారీ చేసిన నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఆసుపత్రులు బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణలో చట్టపరమైన నిబంధనలను ఖచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రోగులు, సిబ్బంది మరియు ప్రజల ఆరోగ్య భద్రత దృష్ట్యా వైద్య వ్యర్థాలను సక్రమంగా వేరు చేసి, శాస్త్రీయ పద్ధతిలో నిర్వర్తించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఆసుపత్రులలో కాలం చెల్లిన మందులను సక్రమంగా ధ్వంసం చేయడం తప్పనిసరి అని స్పష్టం చేశారు. అటువంటి మందులను సాధారణ చెత్తతో కలిపి పారబోసినట్లయితే పర్యావరణానికి, ప్రజారోగ్యానికి తీవ్రమైన ముప్పు కలుగుతుందని హెచ్చరించారు. అలాగే ఆసుపత్రుల చెత్తను సరైన విధంగా వేరు చేయడం అత్యవసరమని పేర్కొన్నారు. రెడ్, యెల్లో, బ్లూ, వైట్ రంగుల బయో కోడింగ్ బ్యాగులు ఉపయోగించి ఇంజెక్షన్ సూదులు, పత్తి, గ్లోవ్స్, శరీర వ్యర్థాలు వంటి బయోమెడికల్ వ్యర్థాలను వేర్వేరు సంచుల్లో వేరు చేయాలని సూచించారు. ఇది వ్యర్థాల శాస్త్రీయ నిర్వాహణకు కీలకమని అన్నారు. అదేవిధంగా, ప్రతి ఆసుపత్రి, క్లినిక్, ల్యాబ్ తమ వద్ద ఉత్పత్తి అయ్యే బయోమెడికల్ వ్యర్థాల వివరాలను "" లో ప్రతిరోజూ డేటా ఎంట్రీ చేయడం తప్పనిసరి తెలిపారు. డేటా ఎంట్రీ చేయని సంస్థలపై కాలుష్య నియంత్రణ మండలి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ "జీవవైద్య వ్యర్థ పదార్థాల నుంచి పర్యావరణాన్ని కాపాడుకుందాం" అనే గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఈఈ కిషోర్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ఎస్.బి.విష్ణు మూర్తి, ప్రజారోగ్య శాఖ ఈఈ బి.ఆదినారాయణ, డీసీఎచ్ఎస్ డాక్టర్ జి. డేవిడ్ సిల్వన్ రాజు, ఐఎంఏ డాక్టర్ మురళి కృష్ణ, ఏపీఎన్ఏ డాక్టర్ విజయ్ కుమార్, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ కె.ఎల్. సుబ్రహ్మణ్యం, మున్సిపల్ సిబిఎంవిటీఎఫ్ అశోక్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అమృత్ పనులను వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్





అనంతపురం,**కదిలించే వార్త/ నవంబర్ 20:** అమృత్ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఇంజనీరింగ్ సెక్టార్ పై పబ్లిక్ హెల్త్, నగరపాలక సంస్థ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పబ్లిక్ హెల్త్ పరిధిలో సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లను వేగవంతం చేయాలని, గుత్తి, గుంతకల్లు పట్టణాల్లో జరుగుతున్న పనులను వేగంగా చేపట్టాలని ఆదేశించారు. అనంతపురం, గుత్తి, గుంతకల్లు, కళ్యాణదుర్గం పట్టణ పరిధిలో పెండింగ్ ఉన్న లెగిసి వేస్ట్ పై దృష్టి పెట్టి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అమృత్ 2 పనులు, ఏఐబి పనులకు సంబంధించి పెండింగ్ ఉండకుండా చేపట్టాలని, ఆయా పనుల్లో ప్రతివారం పురోగతి తీసుకురావాలని, అలసత్వం లేకుండా పనులు చేపట్టాలని సూచించారు. మున్సిపాలిటీలలో నీటి, ఇతర పన్నుల వసూళ్లను చేయాలని, ఇందులో మరింత పురోగతి తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో పబ్లిక్ హెల్త్ ఈఈ ఆదినారాయణ, మున్సిపల్ ఆర్డీ నాగరాజు, నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ పావని, ఈఈ షాకిర్, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

# అనంత మదర్స్ మిల్క్ బ్యాంక్ ఓ అద్భుతం

## శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి కితాబు

## పసికందుల ఆకలి తీర్చడం దైవకార్యంతో సమానం

## ఇక్కడ పని చేయడాన్ని ఉద్యోగులు అదృష్టంగా భావించాలి



అనంతపురం, **కదిలించే వార్త/ నవంబర్ 20:** అనంత మిల్క్ బ్యాంక్ సేవలు ఓ అద్భుతమని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ కితాబునిచ్చారు. అనంతపురంలోని ప్రభుత్వ సర్వజనాస్పత్రిలో ఏర్పాటు చేసిన అనంత మదర్స్ మిల్క్ బ్యాంక్ ను గురువారం ఆమె సందర్శించారు. ఇక్కడ లభిస్తున్న సేవలను ఆమె అడిగి తెలుసుకున్నారు. మదర్స్ మిల్క్ బ్యాంక్ కు వచ్చిన తల్లులతో మాట్లాడారు. వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. రాష్ట్రంలో మొత్తం మూడు మిల్క్ బ్యాంక్ లు(అనంతపురం, తిరుపతి, కాకినాడ)లో ఉండగా అనంతపురంలో ఆర్నెల్ల కిందట ఏర్పాటు చేసిన మిల్క్ బ్యాంక్ కు రోజురోజుకూ ఆదరణ పెరుగుతోందని తెలిసి సంతోషపడ్డారు. మదర్స్ మిల్క్ బ్యాంక్ ఏర్పాటు ఆవశ్యకతను తల్లులకు వివరించి, వారిని చైతన్యవంతులను చేసి ఎక్కువ లీటర్ల పాలు సేకరణకు కృషి చేస్తున్న ఆర్.ఎం.ఓ డాక్టర్ గుజ్జల హేమలత, సిబ్బందిని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ప్రశంసించారు. ఇప్పటి వరకు ఎంత పాలు సేకరించారు, ఎంతమంది తల్లులు పాలు ఇచ్చారు, ఎక్కువ పాలు ఇచ్చిన తల్లులు ఎంతమంది, వారి పేర్లు అడిగి తీసుకున్నారు. పాలు ఇచ్చి సహకరించిన మాతృమూర్తులందరికీ ఎమ్మెల్యే శ్రావణి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా పాలు ఇస్తామని ముందుకు వచ్చే తల్లుల వద్దకే వారి స్వగ్రామాలకు వెళ్లి పాలు సేకరించి తీసుకురావడం గర్వంగా ఉందన్నారు. మిల్క్ బ్యాంక్ లో పని చేసే అదృష్టం అందరికీ రాదని, ప్రస్తుతం పని చేస్తున్న ఉద్యోగులు ఈ విషయాన్ని గుర్తించి మరింత బాధ్యతగా పని చేయాలని కోరారు. పసి కందులకు సేవలదించడం అంటే దేవునికి సేవ చేయడమేనని, ఈ విషయాన్ని గుర్తించి మరింత సమర్థవంతంగా పనిచేయాలని సిబ్బందిని కోరారు. మదర్స్ మిల్క్ బ్యాంక్ కు తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. మాతా శిశువుల ఆరోగ్యానికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, ప్రభుత్వపరంగా కూడా అనంత మదర్స్ మిల్క్ బ్యాంక్ కు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు.

# ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ లో నిర్మాణాలపై ఎమ్మెల్యే దగ్గుపాటి ఫోకస్

**ఏపీఐఐసీ అధికారులతో ఎమ్మెల్యే దగ్గుపాటి సమీక్ష**

**చిన్న తరహా పరిశ్రమల వారికి అన్ని సౌకర్యాలు ఉండాలి**

**ఎక్కువ మందికి ఉపాధినిచ్చే విధంగా దృష్టి సారించాలన్న ఎమ్మెల్యే**



అనంతపురం,**కదిలించే వార్త/ నవంబర్ 20:** ఇటీవల అనంతపురం నగరంలో శంకుస్థాపన జరిగిన ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ లో నిర్మాణాలపై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఫోకస్ చేశారు. నగరంలోని సిరికల్చర్ కార్యాలయ ఆవరణంలో ఈనెల ఫ్లాంటేడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. మొత్తం 4ఎకరాల విస్తీర్ణంలో 16 కోట్లతో ఇక్కడ పార్క్ ఏర్పాటు చేసేలా ప్రణాళికలు చేశారు. ఈనేపథ్యంలో ఇక్కడ భవనాల నిర్మాణాలపై ఎమ్మెల్యే దగ్గుపాటి దృష్టి సారించారు. ఇందులో భాగంగా ఆర్.అండ్.బి అతిథి గృహంలో ఏపీఐఐసీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. అక్కడ ఎలాంటి భవనాలు నిర్మిస్తున్నారన్న దానిపై ఆరా తీశారు. చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసే వారికి అన్ని సౌకర్యాలు ఉండాలని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచించారు. అలాగే ఉన్న స్థలాన్ని సద్వినియోగం చేసుకుని నిర్మాణాలు చేపట్టాలన్నారు. వీలైనంత ఎక్కువ మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వచ్చేలా చూడాలన్నారు. దీంతో పాటు పలు అంశాలపై అధికారులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచనలు చేశారు. ఈ సమీక్షలో ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ నాగ కుమార్, టెక్నికల్ ఆఫీసర్ దేవకాంతమ్మ, అధికారులు విశ్వ, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# పరిగి మండలంలో సిఎస్ఆర్ నిధులతో తాగునీటి ప్లాంట్లు ప్రారంభం





పెనుగొండ **కదిలించే వార్త/ నవంబర్ 20:** శ్రీ సత్యసాయి జిల్లా, పెనుకొండ నియోజకవర్గం పరిగి మండల పరిధిలో రియల్ ఎస్టేట్ బుల్ వారు సిఎస్ఆర్ నిధులతో పలు గ్రామాల్లో శుద్ధ తాగునీటి ప్లాంట్లను ఏర్పాటు చేశారు. బిందు నగర్, ముళ్లమోతుకపల్లి, కోనాపురం, నేతులపల్లి, పరిగి, మోద, కొత్తపల్లి గ్రామాల్లో స్థానిక ప్రజల కోసం ఆధునిక శుద్ధజల వసతులు కల్పించారు. ఈ సందర్భంగా బిందు నగర్‌లో నూతనంగా నిర్మించిన వాటర్ ప్లాంట్‌ను రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖల మంత్రి సవితమ్మ ప్రారంభించారు . మంత్రి సవితమ్మ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యలను పరిష్కరించే దిశగా ప్రైవేట్ సంస్థలు సిఎస్ఆర్ నిధులతో ముందుకొస్తుండటం అభినందనీయమని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి పథకాలను మరిన్ని గ్రామాలకు విస్తరించేందుకు ప్రభుత్వ సహకారం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టేట్ బుల్ ప్రతినిధులు, మండల కూటమి నాయకులు, కార్యకర్తలు, మరియు గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి ని కలిసిన మంత్రి సవిత .

**పలు జాతీయ రహదాలను విస్తరించాలని వినతిపత్రం అందజేసిన మంత్రి సవిత**





పెనుగొండ **కదిలించే వార్త/ నవంబర్ 20:** శ్రీ సత్యసాయి బాబా వారి శతజయంతి ఉత్సవాల్లో పాల్గొనడానికి విచ్చేసిన కేంద్ర రోడ్డు రవాణా జాతీయ రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ ని కలిసి వినతి పత్రం అందజేసిన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవిత ఈ సందర్భంగా పెనుకొండ నియోజకవర్గంలో మరియు హిందూపురం పార్లమెంటు పరిధిలో శరవేగంగా పారిశ్రామికంగా అభివృద్ధి జరుగుతొందని తెలిపారు. ఇందువల్ల ముదిగుబ్బ నుంచి పెనుకొండ పావగడ మీద నుంచి చెలికెరే గ్రామం వరకు వెళ్లే ఇంటర్ స్టేట్ రహదారిని విస్తరించాలని, అదేవిధంగా సోమందేపల్లి నుండి హిందూపురం , దొడ్బల్లాపురం మీదుగా యాలహంక వరకు వెళ్లే రాష్ట్ర రహదారిని జాతీయ రహదారిగా విస్తరించాలని,హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్లే ఎన్ హెచ్ 44 జాతీయ రహదారిని ఆరు లైన్ల రహదారిగా విస్తరించాలని కేంద్రమంత్రికి వినతి పత్రం అందచేసిన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవిత ఈ కార్యక్రమంలో సమాచారం మంత్రులు ,శాసన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రెండు రాష్ట్రాల మధ్య రహదారులను అనుసంధానం చేయండి

**కేంద్ర మంత్రి నితిన్ గడ్కరికి ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి**

**పుట్టపర్తిలో సహచర ప్రజాప్రతినిధులతో కలిసి కేంద్ర మంత్రితో భేటి**

**అనంతపురం-ఎగువపల్లి రోడ్డు విస్తరణ గురించి ప్రత్యేకంగా ప్రస్తావన**

**కుటుంబ సభ్యులతో కలిసి బాబా మహాసమాధిని దర్శించుకున్న సునీత**



రాప్తాడు నియోజకవర్గం, **కదిలించే వార్త/ నవంబర్ 20:** ఆంధ్రప్రదేశ్ సరిహద్దులోని రహదారిని కర్ణాటకతో అనుసంధానించేలా విస్తరించాలని కేంద్ర రోడ్లు, రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. శ్రీ సత్యసాయి బాబా వారి శతజయంతి ఉత్సవాలలో పాల్గొనేందుకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ గురువారం పుట్టపర్తి వచ్చారు. ఈనేపథ్యంలో ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన సహచర ప్రజా ప్రతినిధులతో పాటు ఆయనతో మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు. అలాగే గత కొన్ని సంవత్సరాలనుంచి సమస్యగా ఉన్న అనంతపురం-ఎగువపల్లి రహదారి గురించి ప్రత్యేకంగా మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అనంతపురం నుంచి తగరకుంట మీదుగా ఎగువపల్లికి వెళ్లే రోడ్డు తగరకుంట నుంచి ఎగువపల్లి వరకు 20కిలోమీటర్ల రోడ్డును ఐ.ఎస్.సి పథకం క్రింద డబుల్ లైన్ గా విస్తరించాలన్నారు. ఇందుకోసం 35కోట్ల రూపాయలు నిధులు అవసరమవుతాయని.. వాటిని మంజూరు చేయాలని కోరారు. ఈ రహదారి విస్తరణ వలన ఇటు ఏపీ, అటు కర్ణాటక ప్రాంతాల్ని అనుసంధానం చేసినట్టు అవుతుందన్నారు. దీనిపై కేంద్ర మంత్రికి వినతి పత్రం ఇవ్వగా.. ఆయన సానుకూలంగా స్పందించారు. అధికారులతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. మరోవైపు ఎమ్మెల్యే పరిటాల సునీత తన



కుటుంబసభ్యులతో కలిసి భగవాన్ శ్రీ సత్యసాయి బాబా మహాసమాధిని దర్శించుకున్నారు. సాయి కుల్వంత్ మందిరంలోని మహా సమాధి చెంత నిర్వహించిన కార్యక్రమాలలో వారు పాల్గొన్నారు. తమ కుటుంబ సభ్యులకు బాబా అంటే ఎంతో ఇష్టమైన దైవంగా కొలుస్తున్నారన్నారు. ఆ మహనీయుని శత జయంతి వేడుకల్లో మహాసమాధిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు...

# సాంకేతికతను అందిపుచ్చుకుని క్షేత్రస్థాయిలో రైతుల వద్దకు తీసుకెళ్లాలి

**వ్యవసాయ, అనుబంధ రంగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలి**

**జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**





అనంతపురం, **కదిలించే వార్త/ నవంబర్ 20:** వ్యవసాయ అనుబంధ రంగాలలో పథకాలు, కార్యక్రమాలను ఎలా అమలుచేయాలనే విషయమై సాంకేతికతను అందిపుచ్చుకుని క్షేత్రస్థాయిలో రైతుల వద్దకు తీసుకెళ్లాలని, ఆయా శాఖల అధికారులు పూర్తి సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వ్యవసాయ, అనుబంధ రంగాల అధికారులతో మరియు రైతు ఉత్పత్తిదారుల సంఘం ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. - ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా శాఖల అధికారులు వ్యక్తిగతంగా ఆవిష్కరణలు తీసుకువచ్చేలా పనిచేయాలన్నారు. రబీ 2025లో సాధారణ సాగు విస్తీర్ణం 1,07,261 హెక్టార్లు ఉండగా, ఇప్పటివరకు 43,348.2 హెక్టార్లలో పంటలు సాగు చేయగా, 39 శాతం పంటల సాగు జరిగింది. ప్రస్తుతం జిల్లాలో 36,651 మెట్రిక్ టన్నుల యూరియా, డిఏపి, ఎరువులు అందుబాటులో ఉండగా, అందులో 8,726 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో వుంది. క్షేత్రస్థాయిలో ఎరువులు అందుబాటులో ఉండేలా చూడాలని, అలాగే ఎటువంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఇందుకు సంబంధించి ఎప్పటికప్పుడు వివరాలను ఐఎఫ్ఎంఎస్ లో అప్లోడ్ చేయాలన్నారు. అలాగే రైతు సేవ కేంద్ర సిబ్బంది అన్ని పంటలకు ప్రాంతీయ మార్కెట్ ధరలను సీయం ఆప్ లో నమోదు చేసే విధంగా మార్కెటింగ్ శాఖ వారు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పిఎంఎఫ్ఎంఈ పథకం కింద 400 లక్ష్యాన్ని కేటాయించడం జరగగా, ఇప్పటివరకు 33 దరఖాస్తులను మంజూరు చేయడం జరిగిందని, అగ్రికల్చర్, ఫిషరీస్, పశుసంవర్ధక, తదితర శాఖల అధికారులు కేటాయించిన లక్ష్యాన్ని చేరుకునేందుకు చర్యలు తీసుకోవాలని, ఇందుకు సంబంధించి క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులు, రైతు ఉత్పత్తిదారుల సంఘంలతో సమావేశం నిర్వహించాలని, ప్రతి సోమవారం సంబంధించిన నివేదికను అందించాలన్నారు. మిషన్ ఫర్ డెవలప్మెంట్ ఆఫ్ హార్టికల్చర్ కింద రెండు సంవత్సరాలకు సంబంధించిన కార్యచరణ ప్రణాళికను తయారు చేయాలని ఆదేశించారు. నేషనల్ బ్యాంబో మిషన్ కింద బ్యాంబో సాగుకు రైతులను గుర్తించాలన్నారు. పిఎంఎఫ్ఎంఈ కింద బ్యాంకుల్లో పెండింగ్ ఉన్న దరఖాస్తులను పూర్తి చేయాలన్నారు. ఏపీఎంఐపీ కింద రోజు 200 మంది నుంచి నాన్ సబ్సిడీ కలెక్షన్స్ అసలు చేయాలన్నారు. పశు రైతులకు పీకేసిసి కార్డులను మంజూరు చేయించాలని, కేటాయించిన లక్ష్యాలను రెండు నెలల్లోగా చేరుకోవాలన్నారు. సిరికల్చర్ కింద కేటాయించిన లక్ష్యాలను ఖచ్చితంగా పూర్తి చేయాలన్నారు. ఆత్మ పరిధిలో కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించాలని, పొలం పిలుస్తుంది, ఇతర కార్యక్రమాల్లో ఎక్కువ మంది రైతులు వచ్చేలా చూడాలని, ఆయా కార్యక్రమాలకు సంబంధించి విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు ఫోటోలను అందజేయాలని, ప్రతినెల 25 వేల మంది రైతులకు శిక్షణలను అందించాలని, కంట్రోల్ రూమ్ నుంచి కార్యక్రమాలపై మానిటర్ చేయాలన్నారు. డీఆర్డీఏ, ప్రకృతి వ్యవసాయం డీపీఎంలు సమన్వయం చేసుకొని ఏటీఎంని మరింత పెంచాలన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంఘంకి సంబంధించిన ఉత్పత్తులకు మార్కెట్ పరంగా ఏ విధంగా ట్రాక్ చేయాలి అనే దానిపై ప్రభుత్వం నుంచి తగిన సహకారం అందిస్తామన్నారు. జిల్లాలో 194 రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ఉండగా, వాటి పరిధిలో తయారుచేసిన ఉత్పత్తులకు మార్కెటింగ్ ప్రధాన సమస్య అని, జిల్లాలో ఎఫ్పిఓలు తయారు చేస్తున్న 150 వరకు ఉత్పత్తులను గుర్తించాలని, ఉత్పత్తులను ఎగుమతి చేసే ప్రధాన డిస్ట్రిబ్యూటర్లతో సమావేశం నిర్వహించాలన్నారు. బెంగళూరు, హైదరాబాద్ లలో మార్కెటింగ్ అవకాశాలపై పరిశీలించాలని, జిల్లాలో సత్యసాయి ఫెడరేషన్ సహకారంతో ఉత్పత్తుల అమ్మకాలు విస్తరించేలా చూడాలన్నారు. ఎఫ్పిఓలపై విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్లు, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లకు శిక్షణ ఇవ్వాలన్నారు. పిఎంఎఫ్ఎంఈ కింద ఎఫ్పిఓలకు ఏమైనా సహకారం అందించగలమనేది చూడాలన్నారు. ఇప్పటికే టర్నోవర్ ఉన్న ఎఫ్పిఓలకు సహకారం అందించాలని, వారి ఉత్పత్తులకు మార్కెటింగ్ చేయాలన్నారు. పిఎంఎఫ్ఎంఈ, మిషన్ ఫర్ డెవలప్మెంట్ ఆఫ్ హార్టికల్చర్ కింద అవసరమైన శాంక్షన్లను ఇస్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఉమాదేవి, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి, మార్క్ఫెడ్ డిఎం పెన్నేశ్వరి, ప్రకృతి వ్యవసాయం డీపీఎం లక్ష్మానాయక్, డిసిఓ అరుణ కుమారి, ఆత్మా పీడీ పద్మలత, ఎల్డిఎం నరేష్ రెడ్డి, నాబార్డ్ ఏజీఎం అనురాధ, మార్కెటింగ్, ఫిషరీష్, పశుసంవర్ధక శాఖ జెడి, ఆయా శాఖల అధికారులు, ఎఫ్పిఓలు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శత జయంతి ఉత్సవాలు

**జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్**



పుట్టపర్తి, **కదిలించే వార్త/ నవంబర్ 20:** భగవాన్ శ్రీ సత్య సాయిబాబా శతజయంతి వేడుకలు ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటి వరకు పుట్టపర్తిలో అద్భుతంగా జరుగుతున్నాయని.. అంగరంగ వైభవంగా విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు శ్రీసత్య సాయి జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో... ప్రపంచ ప్రసిద్ధి గాంచిన పుట్టపర్తిలో ఈ శతజయంతి వేడుకలు చారిత్రాత్మకంగా నిర్వహించేందుకు, భక్తులు ఎలాంటి ఇబ్బందులను ఎదుర్కోకుండా అన్ని విభాగాల సమన్వయంతో ఉత్సవాలను అద్వితీయంగా నిర్వహించడం జరుగుతోందన్నారు. భగవాన్ శతజయంతి ప్రధాన కార్యక్రమానికి భారత ప్రధాని నరేంద్ర మోదీ గారితో పాటు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, గౌరవ కేంద్ర పౌర విమానాశ్రయ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు, కేంద్ర బొగ్గు ,గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి, కేంద్ర మంత్రి గడ్కరీ, రాష్ట్ర విద్యా, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర రెవిన్యూ శాఖ మాత్యులు, జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర ఆర్థిక శాఖ మాత్యులు పయ్యావుల కేశవ్, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, రాష్ట్ర బీసీ చేనేత శాఖామంత్రి సవితమ్మ, రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, రాష్ట్ర పర్యాటక శాఖ మాత్యులు కందుల దుర్గేష్, ప్రముఖ క్రికెట్ క్రీడాకారుడు సచిన్ టెండూల్కర్, ప్రముఖ సినీ నటి ఐశ్వర్యరాయ్ బచ్చన్, అనగాని సత్య ప్రసాద్, గౌరవ ఎన్ హెచ్ ఆర్ సి అధ్యక్షులు రామ సుబ్రహ్మణ్యన్, మాజీ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎన్ .వి .రమణ, గౌరవ మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు. అలాగే ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రిలు రాష్ట్ర మంత్రులు కూడా శ్రీ సత్య సాయిబాబా శత జయంతి వేడుకలలో పాల్గొనడం జరిగిందన్నారు. ఇప్పటివరకు పుట్టపర్తి పుణ్య క్షేత్రానికి 424153 మంది భక్తులు విచ్చేశారని, ఇందులో చాలా మంది సాయి100 యాప్ ద్వారా తమ సందర్శన వివరాలను నమోదు చేసుకున్నారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా భక్తుల సౌకర్యార్థం పలు రైల్వే స్టేషన్ల నుండి పుట్టపర్తికి 261 ప్రత్యేక బస్సులను ఉచితంగా నడపగా, ఇప్పటి వరకు 14272 మంది యాత్రికులు వివిధ ప్రాంతాల నుండి రవాణాసేవలు వినియోగించుకున్నారని తెలిపారు. అదనంగా 4606 మంది యాత్రికులు ఉచిత షటిల్ బస్సు సర్వీసుల ద్వారా పుట్టపర్తికి చేరుకున్నారని వివరించారు. ప్రముఖుల పర్యటనల సందర్భంగా 230 మంది వివిఐపి లకు వాహనాలు ఏర్పాటు చేసి వాళ్ళను సందర్శించడానికి అన్ని రకాల సందర్శన చర్యలు పూర్తి చేశామన్నారు. అలాగే మినీ బస్సుల ద్వారా ప్రముఖులు తదితరులు బాబా వేడుకల్లో పాల్గొనడం జరిగిందన్నారు. యాత్రికుల సౌకర్యార్థం తాత్కాలిక బస ఏర్పాట్ల భాగంగా వెస్ట్ గేటు, ఎనుములపల్లి, ప్రశాంతి నిలయం లో 1,92,151 మందికి బస ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాలలో 25 దాకా ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి వైద్య ఆరోగ్య సిబ్బంది ద్వారా వైద్య సేవలు అందించడం జరిగిందని, ఇప్పటివరకు 8011 మంది ఉచిత ఆరోగ్య శిబిరాల వల్ల వివిధ సేవలను వినియోగించుకోవడం జరిగిందన్నారు. వాహనాల పార్కింగ్ కోసం కర్ణాటక నాగేపల్లి, శిల్పారామం, సాయి నగర్ క్రికెట్ గ్రౌండ్, అమూల్య లేఅవుట్, పరేడ్ గ్రౌండ్, ఆనంద్ విలేజ్, సందీప్ బేల్యూ, చెరుకూరి గ్రౌండ్, బుక్కపట్నం రోడ్డు, కమ్మవారిపల్లి తదితర పది ప్రదేశాలు ప్రత్యేకంగా సిద్ధం చేసినట్లు తెలిపారు. ప్రతిరోజు 95 మంది మున్సిపల్ పారిశుధ్య కార్మికుల ద్వారా వివిధ ప్రాంతాలలో పారిశుద్ధ్య పనులను చేపట్టడం జరుగుతున్నదని కలెక్టర్ తెలిపారు. తాగునీటి సరఫరా కు సంబంధించి నీటి ట్యాంకర్ల ద్వారా 42 కేంద్రాలలో నీటి సరఫరా , పురుషులకు 150 టాయిలెట్లు అలాగే మహిళలకు 150 దాకా తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు 356683 మంది భక్తులకు ఉచితంగా అన్నదానం అందించినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా పోలీస్ యంత్రాంగం ఆధ్వర్యంలో 5500 మంది పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేసి భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అత్యవసర సమయాల్లో సేవలందించే విధంగా 18 దాకా గుర్తించిన ప్రదేశాలలో అగ్నిమాపక సేవల నిమిత్తం వాహనాలను ఏర్పాటు చేసి సిబ్బంది ద్వారా సేవలను అందించడంజరుగుతుందన్నారు. అత్యవసర వైద్య సేవల కోసం 25 సపోర్ట్ 108 అంబులెన్స్ వాహనాలను సిద్ధం చేసినట్లు తెలిపారు. అదనంగా రైల్వే స్టేషన్, బస్ స్టేషన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పిహెచ్సీలు) వంటి 13 ప్రదేశాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, అక్కడ అవసరమైన ఔషధాలు మరియు వైద్య సిబ్బంది అందుబాటులో ఉన్నారని కలెక్టర్ పేర్కొన్నారు. ఇప్పటివరకు కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా వివిధ సమస్యలపై స్పందించి సమస్యల పరిష్కారం చేసే విధంగా చర్యలు తీసుకొని 40 దాకా సమస్యలను పరిష్కరించడం తో పాటు సాయి 100 యాప్ ద్వారా 23 ఫిర్యాదులను స్వీకరించి వాటిపై తక్షణ పరిష్కార చర్యలు తీసుకొని పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. అలాగే శిల్పారామం వద్ద సెర్ఫ్ ద్వారా హస్తకళల శిబిరాలు , ప్రతిరోజు సాయంత్రం సమయంలో శిల్పారామం వద్ద వివిధ సాంస్కృత కార్యక్రమాలు, చిత్రావతి నదీలో తెప్పోత్సవం మరియు చిత్రావతి తీరాన లేజర్ షో ద్వారా సందర్శకులు ఆకట్టుకునే విధంగా ప్రదర్శనలను ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

# లేపాక్షిని అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం

**మంత్రి కందుల దుర్గేష్**

**లేపాక్షికి యునెస్కో శాశ్వత గుర్తింపునకు చర్యలు తీసుకుంటామని, త్వరలో లేపాక్షి ఉత్సవాలు జరుపుతామని వెల్లడి**

**పుట్టపర్తి, లేపాక్షి, కదిరిలోని ప్రఖ్యాత ఆలయాలను టెంపుల్ సర్క్యూట్ గా అభివృద్ధి చేస్తామని హామీ**

**16 నెలల కాలంలో పర్యాటక రంగంలో రూ.30 వేల కోట్ల పెట్టుబడులు ఆకర్షించామని స్పష్టం**





లేపాక్షి, **కదిలించే వార్త/ నవంబర్ 20:** లేపాక్షి: లేపాక్షిని అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని,యునెస్కో గుర్తింపును శాశ్వతం చేస్తామని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. గురువారం శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం నియోజకవర్గంలోని చారిత్రక లేపాక్షి క్షేత్రాన్ని మంత్రి కందుల దుర్గేష్ సందర్శించారు. ఈ సందర్భంగా స్థానికంగా కొలువై ఉన్న శ్రీ వీరభద్ర స్వామి ఆలయాన్ని దర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రి కందుల దుర్గేష్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ అద్భుత కళా, శిల్ప సంపదతో అలరారుతోన్న లేపాక్షి క్షేత్రం యునెస్కో తాత్కాలిక వారసత్వ కట్టడాల జాబితాలో చోటు దక్కించుకుందన్నారు. ఇక్కడ దాదాపు 450 -500 ఏళ్ల క్రింద నిర్మించిన శ్రీ వీరభద్ర స్వామి ఆలయం అద్భుత శిల్ప కళా నైపుణ్యానికి ప్రతీకగా నిలిచిందన్నారు. ఆలయం అణువణువులోనూ అద్భుత గాధ ఇమిడి ఉందన్నారు. పురాణ, ఇతిహాసాలను తెలియజెప్పే విధంగా నాటి శిల్పకళా నైపుణ్యంతో చెక్కిన శిల్ప సౌందర్యం అందరికీ అద్భుత అనుభూతిని కల్పిస్తుందన్నారు. ఇలాంటి ప్రాంతాలను కేవలం సందర్శించడమే కాదు అనుభూతిని ఆస్వాదించే స్థాయిలో పర్యాటకంగా అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్రంలో ఎన్నో అద్భుత కట్టడాలు ఉన్నాయన్నారు. వాటన్నింటిని అద్భుతంగా తీర్చిదిద్దుతామన్నారు. లేపాక్షి శ్రీ వీరభద్ర స్వామి ఆలయం, కదిరి లక్ష్మీ నరసింహస్వామి ఆలయం, పుట్టపర్తి సత్యసాయిబాబ నిలయంతో పాటు స్థానికంగా ఉండే ప్రకృతి సౌందర్య ప్రదేశాలనన్నింటిని కలిపి టెంపుల్ సర్క్యూట్ గా అభివృద్ధి చేస్తామన్నారు. ఒకరోజు దర్శనానికి వచ్చే పర్యాటకుడు రెండు మూడు రోజులు ఉండేలా చేయాలన్నదే పర్యాటక శాఖ లక్ష్యమన్నారు. ఈ క్రమంలో పర్యాటకులకు వసతి కల్పనకు హోటల్స్, రిసార్ట్స్ ను పీపీపీ విధానంలో అందుబాటులోకి తీసుకొస్తున్నామన్నారు. పలు పర్యాటక ప్రాంతాల్లో ఎకో, టెంపుల్, హెలీ, అగ్రి,అడ్వెంచర్ తదితర విభిన్న టూరిజం ప్రక్రియలను అభివృద్ధి చేసి టూరిజం హబ్ గా తీర్చిదిద్దుతామన్నారు. రాష్ట్రంలో టూరిజం అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఇన్వెస్టర్లకు ప్రోత్సాహకాలు కల్పిస్తున్నారని తెలిపారు. ఇటీవల జరిగిన సీఐఐ సమ్మిట్ లో రూ.17 వేల కోట్ల పర్యాటక పెట్టుబడులు సాధించామని, గడిచిన 15 నెలల కాలంలో రూ. 12 వేల కోట్ల పెట్టుబడులు ఆకర్షించామని మొత్తంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పర్యాటక రంగంలోనే దాదాపు రూ.30 వేల కోట్ల పర్యాటక పెట్టుబడులు ఆకర్షించామని మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు. ప్రపంచంలోనే ఏపీని పర్యాటకుల ప్రధాన గమ్యస్థానంగా తీర్చిదిద్దుతామన్నారు. భారతీయ శిల్పకళా వైభవానికి, విజయనగర సామ్రాజ్య నిర్మాణ నైపుణ్యానికి లేపాక్షి క్షేత్రం నిలువెత్తు నిదర్శనమని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మీడియాతో ముఖాముఖిలో తెలిపారు. ప్రధానంగా ఆలయ ప్రాంగణంలోని అద్భుతమైన ఏకశిలా నంది విగ్రహం, ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గాలిలో వేలాడే స్తంభం,ఆలయ పైకప్పుపై వేసిన అపురూపమైన కుడ్య చిత్రాలు మన పూర్వీకుల గొప్ప సాంకేతిక పరిజ్ఞానాన్ని, కళాత్మక వారసత్వాన్ని కళ్ళకు కట్టినట్టు చూపించాయని పేర్కొన్నారు. ఈ విలువైన చారిత్రక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించి పర్యాటకంగా మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం పర్యాటక రంగానికి ఏటా రూ.7 కోట్ల రెవెన్యూ ఇచ్చే హరిత రిసార్ట్స్ స్థానంలో రుషికొండ లాంటి రాజప్రాసాదాన్ని కట్టి పర్యాటక శాఖ రాబడిని దెబ్బతీశారన్నారు. పైపెచ్చు తాము అదనంగా ఏటా కోటి రూపాయలు విద్యుత్ బిల్లులు చెల్లించాల్సిన దుస్థితి నెలకొందన్నారు. ఈ క్రమంలో పీపీపీ విధానంలో పర్యాటకాన్ని అభివృద్ధి చేసి ఆదాయాభివృద్ధికి బాటలు వేస్తున్నామన్నారు. అదే క్రమంలో యువతకు ఉపాధి కల్పనకు చొరవ తీసుకుంటున్నామన్నారు. గడిచిన ఐదేళ్లలోని ప్రభుత్వం లేపాక్షి ఉత్సవాలను జరపలేదని తాము త్వరలోనే లేపాక్షి ఉత్సవాలను జరుపుతామన్నారు. ఇప్పటికే తాము పర్యాటకులను ఆకర్షించేలా ఫ్లెమింగో ఫెస్టివల్,అరకు బెలూన్ ఫెస్టివల్, బీచ్ ఉత్సవాలు, విజయవాడలో దసరా ఉత్సవాలు నిర్వహించామన్నారు. ప్రస్తుతం పుట్టపర్తిలో శ్రీ భగవాన్ సత్యసాయి బాబ శత జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో పర్యాటక రంగానికి ఉజ్వలమైన భవిష్యత్ తీసుకొచ్చేందుకు కృషి చేస్తామన్నారు.

## రంజీలో మరో భారీ శతకంతో చెలరేగిన రింకూ.. టెస్టు టీంలోకి తీసుకుంటారా?



దిశ, స్పోర్ట్స్: టీ20 బ్యాటర్ రింకూ సింగ్.. రెడ్ బాల్ ఫార్మాట్లో కూడా తను అద్భుతమైన ఆటగాడినని నిరూపించుకుంటున్నాడు. ఆంధ్రతో జరిగిన మ్యాచులో 165 పరుగులతో అజేయంగా నిలిచి ఆకట్టుకున్న అతను.. తాజాగా తమిళనాడుతో రంజీ మ్యాచులో కూడా భారీ శతకంతో చెలరేగాడు. యూపీ తొలి ఇన్నింగ్సులో 176 పరుగులతో అదరగొట్టాడు. ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్సులో తమిళనాడు 455 పరుగులు చేయగా.. రింకూ సెంచరీతో యూపీ 460 పరుగులు చేసింది. చివరి రోజు తమిళనాడు రెండో ఇన్నింగ్సులో 103/2 స్కోరు వద్ద ఉండగా మ్యాచ్ డ్రాగా ముగించారు. అద్భుతంగా ఆడిన రింకూకు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది. షాయి హోప్ సూపర్ సెంచరీ వృథా.. విండీస్‌పై కివీస్ థ్రిల్లింగ్ విక్టరీటెస్టు టీంలోకి రింకూ?టెస్టుల్లో టీమిండియా మిడిలార్డర్ బలహీనంగా కనిపిస్తున్న సమయంలో రింకూ ఇలా చెలరేగుతుండటం గమనార్హం. ఇది చూసిన పలువురు అతన్ని టీమిండియా టెస్టు జట్టులోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటి వరకు 42 ఫస్ట్ క్లాస్ మ్యాచులు ఆడిన రింకూ.. 59పైగా సగటుతో 9 సెంచరీలు చేయడం గమనార్హం

## టెన్నిస్ హాల్ ఆఫ్ ఫేంలో ఫెదరం ఎంపికైన ఏకైక ప్లేయర్ అతనే!



దిశ, స్పోర్ట్స్: టెన్నిస్ లెజెండ్ రోజర్ ఫెదరర్‌కు అరుదైన గౌరవం దక్కింది. ఈ స్విస్ దిగ్గజానికి 'ఇంటర్నేషనల్ టెన్నిస్ హాల్ ఆఫ్ ఫేమ్ (ఐటీహెచ్ఎఫ్) క్లాస్ 2026'లో చోటు దక్కింది. తొలిసారి ఈ పోటీలో నిలిచిన అతను ఒక్కడికే.. ఈ ఎన్నికల్లో ప్లేయర్ కేటగిరీ నామినేషన్‌కు అవసరమైన ఓట్లు దక్కినట్లు ఐటీహెచ్ఎఫ్ తెలిపింది. రోడ్ ఐలాండ్‌కు చెందిన ఈ ఐటీహెచ్ఎఫ్.. ఎప్పట్లాగే ఈ పోల్ వివరాలను వెల్లడించలేదు. ఈ ఏడాది ఆగస్టు నెలలో ఫెదరర్ పేరును 'హాల్ ఆఫ్ ఫేం'లో చేర్చనున్నారు. ఈ అరుదైన గౌరవం దక్కడం చాలా సంతోషంగా ఉందని, గొప్ప విజేతలు ఉన్న టెన్నిస్ హాల్ ఆఫ్ ఫేమ్‌లో తన పేరు చేరడం చాలా గొప్ప గౌరవమని ఫెదరర్ చెప్పాడు.రంజీలో మరో భారీ శతకంతో చెలరేగిన రింకూ.. టెస్టు టీంలోకి తీసుకుంటారా?ఈ క్రీడ, తన సహచర ప్లేయర్ల నుంచి ఈ గౌరవం దక్కడం తనలో మరింత వినయం పెంచుతుందన్నాడు. తను టెన్నిస్ ఆడిన సమయాన్ని 'గోల్డెన్ టైం'గా పలుమార్లు ప్రస్తావించిన ఫెదరర్.. నోవాక్ జకోవిక్, రఫేల్ నాదల్‌తో కలిసి టెన్నిస్ క్రీడను ఏలాడు. ఏ టోర్నీ అయినా పోటీ ఈ ముగ్గురి మధ్యనే అనేంత గొప్ప రైవలరీ వీరి మధ్య ఉండేది. అప్పట్లోనే 20 గ్రాండ్‌స్లామ్ సింగిల్స్ టైటిల్స్ సాధించి రికార్డు సృష్టించాడు. ఎనిమిదిసార్లు వింబుల్డన్, ఆరుసార్లు ఆస్ట్రేలియా ఓపెన్, ఐదుసార్లు యూఎస్ ఓపెన్, ఒకసారి ఫ్రెంచ్ ఓపెన్ గెలిచి.. కెరీర్ గ్రాండ్‌స్లామ్ పూర్తిచేసిన 8వ టెన్నిస్ లెజెండ్‌గా చరిత్ర సృష్టించాడు.

## గిల్ స్థానంలో అతనికి కెప్టెన్సీ ఇవ్వండి..మహ్మద్ కైఫ్ సంచలనం !




దిశ, వెబ్ డెస్క్: టీమిండియా మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. గిల్ స్థానంలో వన్డే కెప్టెన్సీ తాత్కాలికంగా కే ఎల్ రాహుల్ కు ఇవ్వాలని డిమాండ్ చేశారు మహ్మద్ కైఫ్. గాయం కారణంగా గిల్ తప్పుకున్నాడు కాబట్టి, కే ఎల్ రాహుల్ కు ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. రోహిత్ శర్మకు తిరిగి కెప్టెన్సీ ఎలాగో ఇవ్వరు, కాబట్టి దక్షిణాఫ్రికా వర్సెస్ భారత్ మధ్య జరగబోయే వన్డే సిరీస్ కోసం కేఎల్ రాహుల్ కు కెప్టెన్సీ ఇవ్వాలని రిక్వెస్ట్ చేశారు. రంజీలో మరో భారీ శతకంతో చెలరేగిన రింకూ.. టెస్టు టీంలోకి తీసుకుంటారా?టీమిండియాను లీడ్ చేయగల సత్తా కేఎల్ రాహుల్ కు ఉందని, గతంలో కూడా అతడు జట్టును నడిపించాడని గుర్తు చేశారు. దీంతో మహ్మద్ కైఫ్ వ్యాఖ్యలు వైరల్ గా మారాయి. ఇది ఇలా ఉండగా భారత్ వర్సెస్ దక్షిణాఫ్రికా మధ్య జరిగిన మొదటి టెస్ట్ సందర్భంగా మెడనొప్పి బారిన పడ్డాడు ప్రిన్స్ గిల్. దీంతో రెండో టెస్టుకు ఇప్పటికే దూరం కాగా, దక్షిణాఫ్రికాతో జరిగే వన్డే సిరీస్ నుంచి కూడా అతడు తప్పుకుంటాడని వార్తలు వస్తున్నాయి. ఇలాంటి నేపథ్యంలోనే కెప్టెన్సీ ఎవరికీ ఇవ్వాలి అనేదానిపైన చర్చ జరుగుతోంది


## రెండో టెస్టుకు అలాంటి పిచ్ కావాలని కోరిన గంభీర్



దిశ, స్పోర్ట్స్ : తొలి టెస్టులో సౌతాఫ్రికా చేతిలో భారత్ ఘోర పరాజయం పాలైన విషయం తెలిసిందే. 'ఎవరు తీసుకున్న గోతిలో వారే పడ్డట్టు' స్పిన్ ఉచ్చులో ఇరుక్కున్న భారత్ గెలవాల్సిన మ్యాచ్‌ను కోల్పోయింది. దీంతో హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌పై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఈ నెల 22 నుంచి గువహతి వేదికగా రెండో టెస్టు ప్రారంభంకానుంది. ఈ మ్యాచ్‌కు టీమిండియా మేనేజ్‌మెంట్ గువహతి, బీసీసీఐ హెడ్ క్యూరేటర్ ఆశిష్ భౌమిక్‌కు తమకు కావాల్సిన పిచ్ గురించి తెలియజేసినట్టు తెలుస్తోంది. పేస్, బౌన్స్ పిచ్ కావాలని క్యూరేటర్‌ను కోరినట్టు తెలిసింది. రెండో టెస్టుకు ఎర్ర నేల ఉపరితలం కలిగిన పిచ్‌ను ఉపయోగించనున్నారు. రంజీలో మరో భారీ శతకంతో చెలరేగిన రింకూ.. టెస్టు టీంలోకి తీసుకుంటారా?తొలి టెస్టులో నల్ల నేల పిచ్ వాడారు. ఎర్ర మట్టి ట్రాక్‌లు స్థిరమైన బౌన్స్‌లు ఇస్తాయి. అలాగే, త్వరగా పగుల్లు రావు. కాబట్టి, తొలి టెస్టు లాగా స్పిన్ ఆరంభ రోజుల్లో కాకుండా ఆట సాగే కొద్ది ప్రభావం చూపుతుంది. సాధారణంగా భారత పిచ్‌లపై మూడో రోజు నుంచి పగుల్లు వచ్చి అస్థిరమైన బౌన్స్ రావడంతో బ్యాటర్లు ఇబ్బందిపడుతుంటారు. తొలి టెస్టులో అలా జరగలేదు. తొలి రోజు నుంచి స్పిన్నర్లు చెలరేగారు. ఇప్పుడు గువహతి అలా జరగొద్దని టీమ్ మేనేజ్‌మెంట్ భావిస్తుంది. 'ఎర్ర మట్టితో పిచ్ తయారు చేయబడింది. పిచ్‌పై అధిక పేస్, బౌన్స్ ఉంటుంది. హోం సీజన్ కంటే ముందే భారత జట్టు తమ డిమాండ్లను తెలియజేసింది. పిచ్ టర్న్ అవుతే బంతి పేస్‌తో టర్న్ అవుతుంది. బౌన్స్ అవుతుంది. అందుకే క్యూరేటర్లు మరి ఎక్కువ అస్థిరమైన బౌన్స్ లేని పిచ్ కోసం ప్రయత్నిస్తున్నారు. 'అని బీసీసీఐ వర్గాలు తెలిపాయి.

## తండ్రీకొడుకులు 'డబుల్స్' జంటగా...

### కుమారుడితో కలిసి ఆడిన లీటన్ హెవిట్




సిడ్నీ: మాజీ వరల్డ్ నంబర్‌వన్, రెండు సింగిల్స్ గ్రాండ్‌స్లామ్ టోర్నీల విజేత లీటన్ హెవిట్ (ఆస్ట్రేలియా) రిటైర్మెంట్‌ను వదిలి ఐదేళ్ల విరామం తర్వాత టెన్నిస్ కోర్టులోకి మళ్లీ అడుగు పెట్టాడు. అయితే ఈ పునరాగమనానికి ప్రత్యేక కారణం ఉంది. 44 ఏళ్ల హెవిట్ తన 16 ఏళ్ల కొడుకు క్రజ్ హెవిట్ జోడీగా ఏటీపీ చాలెంజర్ టోర్నీ న్యూసౌత్‌వేల్స్ ఓపెన్ 'డబుల్స్'లో బరిలోకి దిగాడు. ఈ ద్వయానికి వైల్డ్ కార్డ్ దక్కింది.ముగ్గురు కుమారుల్లో క్రజ్ ఒకడు. బుధవారం మొదటి పోరులో సత్తా చాటిన ఈ తండ్రీ కొడుకుల జంట ప్రిక్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించింది. తొలి రౌండ్‌లో లీటన్ హెవిట్ క్రజ్ హెవిట్ 6%-1, 6-%0తో ఆస్ట్రేలియాకే చెందిన హేడెన్ జోన్స్%-%పావ్లె మరింకోవ్‌ను 47 నిమిషాల్లో చిత్తు చేశారు. మరోవైపు సింగిల్స్‌లో కూడా వైల్డ్ కార్డ్‌తో బరిలోకి దిగి తొలి రౌండ్ నెగ్గిన క్రజ్ హెవిట్ రెండో రౌండ్‌లో 7%-5, 3-6, 5-%7తో హయటో మట్సుకోవా (జపాన్) చేతిలో ఓడి నిష్క్రమించాడు. ప్రొఫెషనల్ కెరీర్‌లో 30 సింగిల్స్ టైటిల్స్ సాధించిన లీటన్ హెవిట్ 2001లో యూఎస్ ఓపెన్, 2002లో వింబుల్డన్ నెగ్గాడు. సొంతగడ్డపై 2005 ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో రన్నరప్‌గా నిలిచిన అతను వరల్డ్ నంబర్‌వన్‌గా 80 వారాల పాటు ఉన్నాడు. 2016లో సింగిల్స్‌నుంచి, 2020లో డబుల్స్‌నుంచి హెవిట్ రిటైర్ అయ్యాడు. హెవిట్ తర్వాత పురుషుల విభాగంలో ఏ ఆస్ట్రేలియన్ ఆటగాడు కూడా ఇప్పటి వరకు సింగిల్స్ గ్రాండ్‌స్లామ్ గెలవలేకపోయాడు

## ఫైనల్లో నిఖత్

### ప్రపంచకప్ బాక్సింగ్ ఫైనల్స్ టోర్నీ



న్యూఢిల్లీ: మాజీ ప్రపంచ చాంపియన్, భారత బాక్సర్ నిఖత్ జరీన్ దాదాపు రెండేళ్ల తర్వాత తొలి అంతర్జాతీయ పతకాన్ని ఖాయం చేసుకుంది. వరల్డ్‌కప్ ఫైనల్స్ టోర్నీలో తెలంగాణకు చెందిన నిఖత్ 51 కేజీల విభాగంలో ఫైనల్లోకి ప్రవేశించింది. ఒక్కో వెయిట్ కేటగిరీలో ఎనిమిది మంది అత్యుత్తమ బాక్సర్లు తలపడుతున్న ఈ టోర్నీలో నిఖత్ వెయిట్ కేటగిరీలో ఐదుగురు బాక్సర్లు మాత్రమే బరిలోకి దిగారు. %నేరుగా సెమీఫైనల్ ఆడిన నిఖత్ 5%-%0తో జెనీవా గుల్‌సెవర్ (ఉజ్బెకిస్తాన్)ను చిత్తు చేసింది. భుజం గాయంతో దాదాపు ఏడాది పాటు ఆటకు దూరమైన నిఖత్ కోలుకొని ఇప్పుడే బరిలోకి దిగింది. 2024 ఫిబ్రవరిలో స్ట్రాంజా మెమోరియల్ టోర్నీలో సాధించిన విజయం తర్వాత ఆమె గెలిచే తొలి పతకం ఇదే కానుంది. నేడు జరిగే ఫైనల్లో స్వర్ణ పతకం కోసం గో యి యువాన్ (చైనీస్ తైపీ)తో నిఖత్ తలపడుతుంది. మరో సెమీఫైనల్లో ప్రపంచ చాంపియన్ జైస్మీన్ (57 కేజీలు) 5%-%0తో ఉల్జాన్ సర్‌సెన్‌బెక్ (కజకిస్తాన్)పై గెలిచి ఫైనల్‌కు చేరింది. ఫైనల్లో జాస్మిన్... పారిస్ ఒలింపిక్స్ కాంస్య పతక విజేత వు షి యి (చైనీస్ తైపీ)ని ఎదుర్కొంటుంది. పురుషుల విభాగంలో భారత్‌కే చెందిన జాదూమణి సింగ్ (57 కేజీలు), పవన్ (55 కేజీలు), సచిన్ సివాచ్ (60 కేజీలు), హితేశ్ గులియా (70 కేజీలు) కూడా ఫైనల్లోకి అడుగు పెట్టారు. పురుషుల, మహిళల విభాగాల్లో కలిపి నేడు వేర్వేరు కేటగిరీల్లో జరిగే ఫైనల్స్‌లో భారత్ నుంచి 15 మంది పోటీపడనున్నారు.

## తరుణ్ శుభారంభం

### ఆస్ట్రేలియన్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ



సిడ్నీ: ఆస్ట్రేలియన్ ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్%-%500 బ్యాడ్మింటన్ టోర్నీలో ఐదుగురు భారత షట్లర్లు ప్రిక్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లారు. బుధవారం జరిగిన తొలి రౌండ్‌లో హైదరాబాద్ ప్లేయర్ తరుణ్ మన్నేపల్లి, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కిడాంబి శ్రీకాంత్ సహా లక్ష్యసేన్, హెచ్ఎస్ ప్రణయ్, ఆయుశ్ శెట్టి విజయాలు సాధించారు. తరుణ్ 21%-13, 17-21, 21-%19తో మాగ్నస్ జాన్‌సెన్ (డెన్మార్క్)పై గెలుపొందాడు. 66 నిమిషాల పాటు సాగిన హోరాహోరీ పోరులో తరుణ్ తన షాట్‌లతో ఆకట్టుకున్నాడు. ప్రిక్వార్టర్ ఫైనల్లో ఐదో సీడ్ లిన్ చున్ యీ (చైనీస్ తైపీ)తో తరుణ్ ఆడతాడు. ఇతర మ్యాచ్‌ల్లో లక్ష్యసేన్ 21%-17, 21-%13తో సు లీ యాంగ్ (చైనీస్ తైపీ)పై, ప్రణయ్ 6%-21, 21-12, 21-%17తో యొహానెస్ సౌట్ మార్సెల్లినో (ఇండోనేసియా)పై విజయాలు సాధించారు. ప్రపంచ 85వ ర్యాంకర్‌తో పోరులో తొలి గేమ్‌లో పేలవ ప్రదర్శన కనబర్చిన ప్రణయ్ ఆ తర్వాత కోలుకొని మ్యాచ్‌ను కైవసం చేసుకున్నాడు.ఆయుశ్ శెట్టి 21%-11, 21-%15తో సామ్ యువాన్ (కెనడా)పై, ప్రపంచ మాజీ నంబర్‌వన్ కిడాంబి శ్రీకాంత్ 21%-19, 19-21, 21-%15తో లీ చియా హావ్ (చైనీస్ తైపీ)పై గెలుపొందారు. భారత్‌కే చెందిన కిరణ్ జార్జ్ 21%-11, 22-24, 17-%21తో ఆరో సీడ్ కెంటా నిషిమొటో (జపాన్) చేతిలో పోరాడి ఓడాడు. మిక్స్‌డ్ డబుల్స్‌లో మోహిత్ జగ్లాన్%-%లక్షిత జగ్లాన్ జంట 12%-21, 16-%21తో నైల్ యాకురా%-%క్రిస్టల్ లై (కెనడా) ద్వయం చేతిలో ఓడింది.

## కురసావ్... కొత్త చరిత్ర

### ప్రపంచకప్ ఫుట్‌బాల్ టోర్నీకి అర్హత సాధించిన అతిచిన్న దేశంగా రికార్డు



కింగ్‌స్టన్ (జమైకా): ప్రతికూలతల గురించి పదేపదే ప్రస్తావించకుండా... పక్కా ప్రణాళికతో... సరైన మార్గదర్శకుడి ఆధ్వర్యంలో... పోరాడితే అద్భుతం చేయవచ్చని... కేవలం 1,56,115 మంది జనాభా కలిగిన కురసావ్ దేశం నిరూపించింది. 95 ఏళ్ల చరిత్ర కలిగిన పురుషుల ఫుట్‌బాల్ ప్రపంచకప్ టోర్నీకి అర్హత సాధించిన అతిచిన్న దేశంగా కురసావ్ చరిత్ర పుటల్లో చోటు సంపాదించింది. ఉత్తర, మధ్య అమెరికా, కరీబియన్ జోన్ క్వాలిఫయింగ్ టోర్నీలో కురసావ్ గ్రూప్ 'బి' విజేతగా నిలిచి తొలిసారి ప్రపంచకప్ బెర్త్‌ను సొంతం చేసుకుంది. జనాభా పరంగా ప్రపంచకప్ టోర్నీకి అర్హత పొందిన అతిచిన్న దేశంగా ఐస్‌లాండ్ (2018లో 3,50,000 జనాభా) పేరిట ఉన్న రికార్డును కురసావ్ సవరించింది. కరీబియన్ దీవుల్లో 444 చదరపు కిలోమీటర్ల వైశాల్యంలో విస్తరించిన ఈ ద్వీపదేశం... జమైకా జట్టుతో బుధవారం జరిగిన గ్రూప్ 'బి' చివరి లీగ్ మ్యాచ్‌ను 0%-%0తో 'డ్రా' చేసుకుంది. తద్వారా నాలుగు జట్లున్న గ్రూప్ 'బి'లో ఆడిన ఆరు మ్యాచ్‌ల్లో మూడింట గెలిచి, మూడింటిని 'డ్రా' చేసుకొని 12 పాయింట్లతో టాప్‌లో నిలిచింది. నెదర్లాండ్స్‌కు చెందిన విఖ్యాత కోచ్ డిక్ అడ్వోకాట్ ఆధ్వర్యంలో కురసావ్ ప్రపంచకప్‌లో ఆడాలన్న తమ స్వప్నాన్ని సాకారం చేసుకుంది. గతంలో అడ్వోకాట్ 1994 ప్రపంచకప్‌లో క్వార్టర్ ఫైనల్ చేరిన నెదర్లాండ్స్ జట్టుకు... 2006 ప్రపంచకప్‌లో దక్షిణ కొరియా జట్టుకు కోచ్‌గా ఉన్నారు. గతంలో నెదర్లాండ్స్ అంటిలీస్‌గా గుర్తింపు పొందిన కురసావ్ 2011లో స్వయం ప్రతిపత్తిని సాధించింది. బెర్త్ ఎలా దక్కిందంటే... ఉత్తర, మధ్య అమెరికా, కరీబియన్ జోన్‌లో భాగంగా మొత్తం 32 జట్లు బరిలోకి దిగాయి. ఈ 32 జట్లను ఆరు గ్రూప్‌లుగా విభజించారు. ఈ ఆరు గ్రూప్‌లకు సంబధించి అన్ని మ్యాచ్‌లు పూర్తయ్యాక ఒక్కో గ్రూప్‌లో తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు (12) మూడో రౌండ్‌కు అర్హత పొందాయి. మూడో రౌండ్‌లో 12 జట్లను మూడు గ్రూప్‌లుగా (ఒక్కో గ్రూప్‌లో 4 జట్లు) విభజించారు. మూడో రౌండ్ మ్యాచ్‌లు ముగిశాక మూడు గ్రూప్‌లలో విజేతగా నిలిచిన జట్లు ప్రపంచకప్‌కు అర్హత సాధిచాయి. గ్రూప్ 'ఏ' నుంచి పనామా... గ్రూప్ 'సి' నుంచి హైతీ కూడా ప్రపంచకప్ బెర్త్‌లు సాధించాయి. అమెరికా, కెనడా, మెక్సికో ఆతిథ్యమిస్తున్న 2026 ప్రపంచకప్‌లో తొలిసారి 48 జట్లు ఆడనున్నాయి. ఇప్పటి వరకు 42 దేశాలు అర్హత సాధించగా ... మరో 6 దేశాలు ఇంటర్ కాంటినెంటల్ ప్లే ఆఫ్ టోర్నీల ద్వారా అర్హత పొందుతాయి.

## 'టైబ్రేక్'కు అర్జున్ పోరు



పనాజీ (గోవా): 'ఫిడే' ప్రపంచ కప్ చెస్ టోర్నమెంట్‌లో భారత ఆటగాడు అర్జున్ ఇరిగేశి క్వార్టర్ ఫైనల్ పోరు 'టైబ్రేక్'కు చేరింది. అర్జున్, చైనా గ్రాండ్‌మాస్టర్ వె యి మధ్య మంగళవారం జరిగిన రెండో గేమ్ 32 ఎత్తుల్లో 'డ్రా'గా ముగిసింది. %వీరి మధ్య సోమవారం జరిగిన తొలి గేమ్ కూడా సమంగా ముగిసింది. దాంతో ఫలితం తేల్చేందుకు బుధవారం 'టైబ్రేక్' నిర్వహిస్తారు. రెండో గేమ్‌లో తెల్ల పావులతో బరిలోకి దిగిన అర్జున్ పలు సందర్భాల్లో ఆధిక్యం ప్రదర్శించినా... దానిని చివరి వరకు నిలబెట్టుకోలేకపోయాడు. ఈ టోర్నీలో మిగిలిన ఎనిమిది మంది ఆటగాళ్లలో అత్యుత్తమ ర్యాంకింగ్ ఉన్న అర్జున్ మిడిల్ గేమ్‌ను చూస్తే గెలుపు ఖాయమనిపించింది. కానీ కీలక దశలో ఒక ఎత్తును తప్పుగా వేయడంతో దీనిని వె యి సమర్థంగా వాడుకొని తప్పించుకోగలిగాడు. ఆ తర్వాత 'డ్రా' తప్ప మరో ఫలితానికి అవకాశం లేకపోయింది. అయితే ర్యాపిడ్ ఫార్మాట్‌లో అర్జున్‌కు ఎక్కువ విజయావకాశాలు ఉన్నాయి.మరో క్వార్టర్ ఫైనల్‌లో అలెగ్జాండర్ డొన్‌చెంకో (జర్మనీ)ను నాదిర్‌బెక్ యాకుబోవ్ (ఉజ్బెకిస్తాన్) సెమీఫైనల్లోకి అడుగు పెట్టాడు. ఆండ్రీ ఎసిపెంకో (రష్యా), స్యామ్ షాంక్‌లాండ్ (అమెరికా) మధ్య...జోస్ మార్టినెజ్ (మెక్సికో), జవోఖిర్ సింద్రోవ్ (ఉజ్బెకిస్తాన్) మధ్య జరిగిన రెండో గేమ్‌లు కూడా 'డ్రా' ముగిశాయి. దాంతో ఈ రెండు మ్యాచ్‌లలో కూడా సెమీస్ చేరేదెవరో నేడు జరిగే 'టైబ్రేక్'లోనే తేలనుంది.

## రాణించిన సికందర్ రజా.. కష్టాల్లో శ్రీలంక



%పాకిస్తాన్ ట్రై సిరీస్‌లో ఇవాళ (నవంబర్ 20) జింబాబ్వే, శ్రీలంక జట్లు తలపడుతున్నాయి. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన జింబాబ్వే నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 162 పరుగులు చేసింది. ఓపెనర్ బ్రియాన్ బెన్నెట్ (49), కెప్టెన్ సికందర్ రజా (47) ఓ మోస్తరు స్కోర్లతో రాణించగా.. మిగతా వారంతా విఫలమయ్యారు.%మరుమణి 10, బ్రెండన్ టేలర్ 11, ర్యాన్ బర్ల్ 18, మున్యోంగ డకౌట్, ముసేకివా 11, బ్రాడ్ ఈవాన్స్ 4 పరుగులు చేసి ఔటయ్యారు. మపోసా 5, క్రెమర్ 3 పరుగులతో నాటౌట్‌గా నిలిచారు. శ్రీలంక బౌలర్లలో నువాన్ తుషార (3-0-30-0) మినహా అందూ పొదుపుగా బౌలింగ్ చేశారు. హసరంగ 3 వికెట్లతో సత్తా చాటగా.. ఎషాన్ మలింగ 2, తీక్షణ, చమీరా తలో వికెట్ తీశారు.52 పరుగులకే సగం వికెట్లు కోల్పోయిన శ్రీలంకఅనంతరం లక్ష్య ఛేదనలో శ్రీలంక పీకల్లోతు కష్టాల్లో కూరుకుపోయింది. 52 పరుగులకే సగం వికెట్లు కోల్పోయి ఓటమి దిశగా సాగుతోంది. నిస్సంక? (0), కుసాల్ మెండిస్ (6), కుసాల్ పెరీరా (4), భానుక రాజపక్స (11), కమిందు మెండిస్ (9) ఔట్ కాగా.. షనక (17), హసరంగ క్రీజ్‌లో ఉన్నారు.కాగా, పాకిస్తాన్ వేదికగా జరుగుతున్న ఈ సిరీస్‌లో ఇప్పటివరకు ఓ మ్యాచ్ జరిగింది. నవంబర్ 18న జరిగిన ఈ మ్యాచ్‌లో జింబాబ్వేపై పాకిస్తాన్ 5 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఆ మ్యాచ్‌లోనూ తొలుత బ్యాటింగ్ చేసిన జింబాబ్వే నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 147 పరుగులకే పరిమితమైంది.

బెన్నెట్ (49), మరుమణి (30), సికందర్ రజా (34 నాటౌట్) పర్వాలేదనిపించారు. పాక్ బౌలర్లు మూకుమ్మడిగా సత్తా చాటి జింబాబ్వేను దెబ్బకొట్టారు.లక్ష్య ఛేదనలో పాక్ సైతం తడబడినప్పటికీ.. అంతింగా విజయం సాధించింది. 19.2 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఫకర్ జమాన్ (44), ఉస్మాన్ ఖాన్ (37 నాటౌట్) రాణించారు. బంతితో (4-0-22-2) సత్తా చాటిన మొహమ్మద్ నవాజ్ (21 నాటౌట్) బ్యాట్‌తోనూ రాణించి పాక్‌ను విజయతీరాలకు చేర్చాడు.

## ప్రధాని మోడీని కలిసిన కాయగూరల లక్ష్మీపతి



అనంతపురం, కదిలించే వార్త, నవంబర్ 20 : భారత ప్రధాని నరేంద్ర మోడీ భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శతజయంతి వేడుకలలో పాల్గొనేందుకు పుట్టపర్తికి విచ్చేశారు. ఈ సందర్భంగా జనసేన సీనియర్ నాయకులు కాయగూరల లక్ష్మీపతి ప్రధాని మోడీని కలిసి అభివాదం చేశారు. ప్రధాని మోడీని కలవడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

## పుట్టపర్తి అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించినందుకు కృతజ్ఞతలు..

### ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు పుట్టపర్తి ప్రజల తరపున అభినందనలు..

### జనసేన పుట్టపర్తి నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్



అనంతపురం, కదిలించే వార్త, నవంబర్ 20 : ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి అభివృద్ధికి నిధులు కేటాయించడం పట్ల ఈ నియోజకవర్గ ప్రజలు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు అభినందనలు తెలుపుతున్నారని.. ఈ సందర్భంగా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు జనసేన పుట్టపర్తి నియోజకవర్గ సమన్వయకర్త, ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ అన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలో త్వరలో జరిగే అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి విచ్చేయాలని.. పత్తి చంద్రశేఖర్, స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డితో పాటు పవన్ కళ్యాణ్ ను కలిసి విజ్ఞప్తి చేశారు.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt) APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur. ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710